Published from Vijayawada
RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

ప్రజాభూమి **కావలెను** ప్రజాభూమి
ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉమ్మడి 13 జిల్లాలలో 5 జిల్లాలకు RNI అనుమతి కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి , ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి
చీఫ్ ఎడిటర్
95021 16677

| విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:68 | శుక్రవారం | జులై 18, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No.14 | Issue No.68 | Friday | 18 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




## ఆగని రేషన్ బియ్యం అక్రమ రవాణా
# "దయలేనిదత్తు" పై అందరూ దయ చూపడమేనా..?



**చింతలపూడి నియోజకవర్గంలో అక్రమ రవాణా అడ్డుకట్ట వేయలేరా...**
**రేషన్ బియ్యం డాన్ రామచంద్రుడి దళారుడి అంటే హడలేనా?**
**టచ్ చేస్తే టార్చర్ తప్పదా?**
**పట్టుపడేది క్వింటాల్లో - తరలిపోయేది టన్నుల్లో**
**ఎమ్మెల్యే సొంగరోషన్ ఆదేశాలు కూడా లెక్కలేవా?**

(మత్తే బాబీ ప్రజాభూమి స్పెషల్ కరెస్పాండెంట్, ఏలూరు నుంచి)



నేరం ఒక్కటే కాకపోతే నేర స్వభావం మారిందన్న చందంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు ఎండియూ వాహ నాలు తొలగించి డీలర్లకు పిడీఎస్ రైస్ అప్పగించింది. అంతే తప్ప అక్రమ రవాణా అన్నది అనాటి ప్రబు త్వం కంటే కూటమి ప్రభుత్వం లోనే పేదల కడుపు కొట్టి రేషన్ స్మగ్లర్లు కొల్లగొడుతున్న తీరు మాత్రం ఏమాత్రమూ మారలేదని చెప్పడానికి సిగ్గుచేటు గా ఉంది. మంత్రి మనోహర్ మాటలు మనోహరంగా ఉన్నా యనే విమర్శ లు వచ్చిపడుతు న్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఓ మంత్రి అండదండలతో రేషన్ బియ్యాన్ని అడ్డగోలుగా తరలించి అడ్డు అదు పూ లేకుండా బరితెగిం చిన బడా స్మగ్లర్ రేషన్ డాన్ రామచంద్రుడు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కాకపోయిన అదే తీరు కూటమి ఎమ్మెల్యే లు ఓ మంత్రి ముడుపుల మాయలో పడి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాన్ని కూడా మరిచి పిడీఎస్ డాన్ కే దాసోహం అంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ముఖ్యంగా ఏలూరు జిల్లా, చింతలపూడి నియోజకవర్గం పరిధిలో లింగపాలెం కేంద్రంగా పాగా వేసిన పిడిఎస్ డాన్ రామ చంద్రుడి ప్రధాన దళారీ దయలేని దత్తు తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యం రవాణాపై ఎన్ని కథనాలు వెలువడిన కూడా అడ్డుకట్టవేయడానికి చర్యలు మాత్రం శూన్యమనే చెప్పాలి.నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా చాప కింద నీరులా విస్తరించిందనే ఆరోపణలు ఉన్నాయి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్ల వ్యయంతో ఎన్నో ఆశయాలతో పంపిణీ చేస్తున్న ఈ బియ్యం అక్రమార్క దళారులు, రేషన్ బియ్యం డాన్ రామచంద్రుడు,

మిగతా 2లో

# ఖాఖీలే కోటా బియ్యం కు కొమ్ము కాస్తున్నారా...?



ఖాకీలే ధర్మాన్ని
విస్మరిస్తుంటే
ఇంతకంటే కానీ
కాలం
ఇంకేముంటది..
కూటమి
ప్రభుత్వం లో కూడా రామచంద్రడుదే హవ్వానా..
నాడు లారీలు కారులు ఢీకొట్టిన ఘటన మరిచారా..
మాయ మాటలు చెప్పి ముష్టి దాడులు చేసిన కూడా ..
రామచంద్రుడి రూపాయలు అంత రుచిస్తున్నాయా...
ఇదేమి రావణ రాజ్యం కాదుగా...
అడ్డరోడ్డు లో లారీలు పట్టుబడ్డాయని ..
భౌతికదాడికి దిగితే బ్రతికి బైట పడ్డ ఘటన చోటుచేసుకున్నా...
బోడి గుండోడి కోసం బోలెడు పథకాలు వేసినా..
పిడీఎస్ కోసం ఎంతవరకయిన పోతానంటుంటే...
ఇదే తీరుతో తెలంగాణ పోలీసులు రంగంలోకి దిగగా..
సంబరాల్లో ఉండాల్సిన రాంబాబు స్వర్గం చేరుకున్నా కూడా...
కట్టడి చేయాల్సిన ఖాఖీలే స్నేహం చేస్తుంటే...
తిరువూరు తతంగం ఏమిటో తెలిసినట్లేనా...
ఇక ఈ రామచంద్రుడి కి తిరుగులేనట్లేనా...
కూటమి ప్రభుత్వం కూడా కోటా బియ్యం కట్టడి చేయలేదా...
ఎవరీ రామచంద్రుడు...ఎవరా కొమ్ము కాస్తున్న ఖాఖీలు..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..

## రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి ఎన్నటికీ మరువలేనిది




**సీమ కరవు, రైతుల కష్టాలు తెలిసిన వాణ్ని...నీళ్లతోనే బతుకులు మారతాయని నమ్మిన వ్యక్తిని**
**సీమలో నీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్...ఆచరణ నాది**
**గత ప్రభుత్వం హంద్రీనీవాకు రూపాయైనా ఖర్చు పెట్టిందా.?**
**సంక్షేమం ఇవ్వడం గొప్పగా భావించడం లేదు..బాధ్యతగా స్వీకరిస్తున్నాం**
**రాయలసీమంటే వాళ్లది ఓట్ల రాజకీయం..నాది అభివృద్ధి సంకల్పం**
**నీటికోసం తెలుగు రాష్ట్రాల మధ్య ఘర్షణ వద్దు...ఇచ్చిపుచ్చుకుందాం**
**సాగునీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి 3 పంపుల ద్వారా హంద్రీనీవాకు నీటిని విడుదల చేసిన సీఎం**
**జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి**
**రికార్డు సమయంలో ప్రాజెక్టు పనుల పూర్తిలో భాగస్వామ్యమైన మంత్రులు, అధికారులకు అభినందన**

2

## 'ఆకాష్ ప్రైమ్' ప్రయోగం విజయవంతం



న్యూఢిల్లీ : దేశీయంగా అభివృద్ధి చేసిన వైమానిక రక్షణ వ్యవస్థ 'ఆకాశ్ ప్రైమ్'ని భారత సైన్యం లడఖ్‌లో విజయవంతంగా ప్రయోగిం చింది. ఈ క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేసిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) సీనియర్ శాస్త్రవేత్తల సహకారంతో ఆర్మీ వైమానిక దళం ఈ పరీక్షను నిర్వహించిందని సీనియర్ అధికారి గురువారం ప్రకటించారు. తూర్పు లడఖ్‌లో 15,000 అడుగుల ఎత్తులో రెండు రోజుల పాటు ఈ పరీక్షను నిర్వహించారని అన్నారు. ఎత్తైన వాతావరణంలో వేగంగా కదులు తున్న వైమానిక లక్ష్యాలపై ఆకాష్ ప్రైమ్ రెండు ప్రత్యక్ష దాడులు చేపట్టిం దని అన్నారు. మొదట దీనిని ఆపరేషన్ సిందూర్ సమ యంలో ప్రయోగించారని, ఫలితాలు బాగున్నాయని అధికారి తెలిపారు.ఆకాష్ ప్రైమ్‌లో వాతావరణం మరియు భూభాగంతో సంబంధం లేకుండా మెరుగైన కచ్చితత్వాన్ని సాధించేందుకు స్వదేశీ యాక్టివ్ రేడియో ఫ్రీక్వెన్సీ (ఆర్‌ఎఫ్) సీకర్‌ను అమర్చారు. ఇది మధ్యస్థ-శ్రేణి రక్షణ వ్యవస్థ. ఉపరితలం నుండి గగన తలానికి క్షిపణులను ప్రయోగించడంతో పాటు మొబైల్, సెమీ మొబైల్ మరియు స్థిరమైన సైనిక స్థావరాలను వైమానిక దాడుల నుండి రక్షిస్తుంది. దీనిని 4,500 మీటర్ల ఎత్తులో కూడా ప్రయోగించవచ్చు. సుమారు 25-30 కి.మీ దూరంలోని లక్ష్యాలను ఛేధించగలదు.

## ఆర్‌సిబి కారణంగానే తొక్కిసలాట



బెంగళూరు : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) కారణంగానే తొక్కిసలాట జరిగిందని గురువారం కర్ణాటక ప్రభుత్వం స్టేటస్ నివేదికలో పేర్కొంది. ఆర్‌సిబి, వారి ఈవెంట్ మేనేజ్‌మెంట్ డిఎన్‌ఎ నెట్‌వర్క్స్ ప్రై.లి, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కెఎస్‌సిఎ) లు చెన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాటకు కారణమని కర్ణాటక ప్రభు త్వం తెలిపింది. ఈ నివేదికను కర్ణాటక హైకోర్టుకు సమర్పించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలి పాయి. ఆర్‌సిబి విజయోత్సవ ర్యాలీ సందర్భంగా చెన్న స్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11మంది అభిమానులు మరణించిన సంగతి తెలిసిందే. డిఎన్‌ఎ నెట్‌వర్క్స్ ప్రై.లి, కెఎస్‌సిఎలు ముందస్తు అనుమతి లేకుండా, అధికారులకు వివరాలను అందించకుండా ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొంది.అహ్మదాబాద్‌లో ఆర్‌సి బి మరియు పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)ల మధ్య ఐపిఎల్ ఫైనల్‌కు కొన్ని గంటల ముందు

## నేనే తారలాగా వచ్చా నీకోసమని అంటూ..



నన్ను ఆదుకున్న ఆఖరి నీవే నని నంగనాచి<
పలుకులు పలికగానే
రంగురల్లోడు గింగరాలు తిరిగితే...
నీతోడు లేకుంటే ఆకాశాన్ని
చూసేదాన్నంటూ...
పుండుపుట్టిన వాడి పుట్టి ముంచి ...
గున్నమామిడి తోటల్లో కోకిలవై వచ్చావని రాజుగారి పాలెం పోతే...
అబ్బా నే పాడలేని పాటల్లో పల్లవి తెచ్చావని ఒకడంటే..
నీవు పాడలేని పాటలు పడిస్తానని ఒకడు అంటే..
వరుల విరుల తొలి మధుమాసం దుబాయ్ నుంచి వచ్చిందని ఎవరికి వారనుకుంటే...
ఈ అందాలన్నీ నావే...కాదు నావే నంటూ లోన ఎవడికి వాడు ఎదురు చూడగా...
ఎవడి దగ్గర ఏ అవసరమో అంత లూటీ చేసి...
వీడికి వాడికి హ్యాండ్ ఇస్తే...
వీడెమో ఉన్నత స్థాయి నుంచి ఉలవపాడు కు పడిపోయే...
వాడేమో ఉప్పాలపాడు నుంచి బడ్డీకొట్టుకొచ్చి బజారున పడితే...
ఆ తార ఇంకో అవతార మెత్తి నారాకోడూరు చేరగా...
అక్కడ అమావాస్య ఆకాశం జాబిలమ్మ ఉయ్యాలా అంటూ..
హిమాలయ శిఖరం లో ప్రేమ లేఖ రాయాలా అంటే...
నేను కలియుగ సీతను నీకోసం ఏ లంకయిన దాటిరానా అంటే...
చిగురు వేసిందే నా ప్రియ మాసం అనుకుంటూ ఉన్నాడు.. ఈ మోసం తెలియక..
ఇక ఈ తార చేతిలో తింగరులెందరున్నారో మరి...
ఓ తార నీకు అసలు జాతర ఎప్పుడు జరుగుతుందో..
ఎవరీ తార... ఎవరికోసం..ఎందరి కోసం వచ్చింది...

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..

# నా ప్రేమ నవపారిజాతమంటూ...!



పలికింది ఓ పనికిమాలిన
ముం...?
అందుకు పుండు పుట్టిన
వాడు పులకించి పోతే...
రంగురాల్లోడు రవ్వంత
యినా ఆగక పోయే...
బడ్డి కొట్టుది బజారు
పలుకులు పలుకగా ..

నీ ఎద వీణపై మనకథ మీటుదాం
అంటూ...
ఎంత మంది ఎదవీణ లపై కథలు
రాసిందో..ఇప్పుడు రాయబోతుం
దంటే...
అనురాగాల రాగాన్ని గానా నూరేళ్ల
బంధం కానా అంటే..
అన్ని వదులుకుని ఆ ఊరు ఈ ఊరు
తిరగడానికి ఉప్పాలపాడు నుంచి
ఊరేగి రాగా...
మన స్వరాలు కలిసాయి...స్థిరంగా
సాగిద్దాం సుఖంగా అంటే...
ఇదంతా గత జన్మబంధాలు నేడు ఇలా
అని అనగానే..
అన్నం పెట్టే దానికి అన్యాయం
చేయబోయాడు పుండు పుట్టిన వాడు...
రంగురాల్లోడు మరీ రంగుల్లో
తేలియాడే ఏకంగా...
గగనాల పందిళ్లలోన సగ బాగామవు
తానంటూ గాడిలోకి దింపితే...
రంగురాల్లోడు రంగు రంగు బట్టలేసు
కుని సర్వీసు రోడ్లలోకి తీసుకెళ్లి
రంగులన్ని చూస్తే...
పుండు పుట్టినవాడు పట్టుచీరకు
డబ్బులిచ్చి పొట్లాట పెడితే...
పట్టుచీర ప్రేమ చివరికి చిక్కుల్లో
పడవేస్తే...
కూలి పోయే కోటలో కానరాక పోయే
కరుణ..
సరసాల సమయాల్లో మనసారా పెనవే
సుకోనా అనగానే..
పుండు పుట్టిన వాడు ఒక వైపు...
రంగురాల్లోడు మరోవైపు
పరుగులు తీసి...
ఆఖరికి పురుగుమందు బాటిళ్లు
పంపినా ...
ఫలించక పోయే ఈ కలియుగ
పతివ్ర...
ఇక ఈ నాడు ఆ ప్రేమ ఎక్కడ
కురిపిస్తోందో మరి..
ఎవరీ వయ్యారి... ఎంతమంది కి ఎసరు
పెట్టిందో...



(ఇది బైటికి రాణి యదార్థ గాథ)

"నా ప్రేమ నవ పారిజాతం పలికింది ప్రియ సుప్రభాతంనా ప్రేమ నవ పారిజాతం పలికింది ప్రియ సుప్రభాతంనా ప్రేమ నవ పారిజాతం పలికింది ప్రియ సుప్రభాతంనీ ఎద వీణపై మన కథ మీటగానీ ఎద వీణపై మన కదమీటగాఅను రాగాల రాగానై రానా నూరేళ్ళ బంధాన్ని కానా నా ప్రేమ నవ పారిజాతం పలికింది

మిగతా 2లో

## ఆర్‌సిబి కారణంగానే తొక్కిసలాట

మొదటిపేజీ తరువాయి

జూన్ 3న సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో డిఎన్ఎ నెట్‌వర్క్స్ ప్రై.లి.తరపున కెఎస్‌సిఎ కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌కు ఒక లేఖను పంపినట్లు నివేదిక తెలిపింది. ఈ టోర్నమెంట్‌లో ఆర్‌సిబి విజయం సాధిస్తే.. ఆర్‌సిబి/ డిఎన్ఎ ప్రై.లి యాజమాన్యం చిన్నస్వామి స్టేడియం చుట్టూ విజయోత్సవ ర్యాలీ చేపడతామని పేర్కొంది. ఇది చట్టం ప్రకారం అనుమతి కోసం అభ్యర్థన మాత్రమే కాదు, కేవలం ఒక సమాచారం మాత్రమేనని నివేదిక తెలిపింది. హాజరయ్యే జనసమూహంపై అంచనా లేకపోవడం, ఈవెంట్, నియంత్రణ చర్యలకు సంబంధించి కీలకమైన సమాచారం లేకపోవడంతో పోలీసులు అనుమతి నిరాకరించారు. అయితే ప్రతిపాదన తక్కువ సమయంలోనే పంపడంతో .. తగినవిధంగా విశ్లేషించలేదని పేర్కొంది.జూన్ 4న ఆర్‌సిబి ఏకపక్షంగా ర్యాలీ చేపడుతున్నట్లు ఉదయం 7.01 గంటల నుండి సోషల్‌మీడియాలో పోస్టుల్లో ప్రకటించింది. సాయంత్రం 5.00గంటలకు ర్యాలీ ప్రారంభం కానుందని, అనంతరం స్టేడియంలో వేడుకలు ఉంటాయని మధ్యాహ్నం 3.14 గంటలకు వచ్చిన చివరి పోస్టులో పేర్కొన్నారు. అయితే పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకోవడంతో ఆన్‌లైన్‌లో ఉచిత పాస్‌లు అందుబాటులో ఉన్నాయని ఈ పోస్ట్‌లో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## బీఆర్ఎస్ రాంగ్...కాంగ్రెస్ కరెక్ట్...

## కవిత రూటు ఎటు ?



బీఆర్ఎస్ నుంచి మెల్లగా కవిత దూరం అయిపోతున్నారు. కల్వకుంట్ల కవిత కాస్తా జాగృతి కవితగా పరిణామ క్రమం చెందారు. ఆమెది సొంత జెండా సొంత అజెండాగా మారింది. బీఆర్ఎస్ లో అన్న కేటీఆర్ తండ్రి కేసీఆర్ ఉండగానే తనకు సరైన రాజకీయ న్యాయం జరగదని ఆలోచించారో ఏమో లేక ఈ ఎమ్మెల్సీ పదవే తనకు చివరి అధికార మజిలీ అక్కడ అని ఊహించారో తెలియదు కానీ కవిత మాత్రం సొంతంగానే అడుగులు వేస్తున్నారు. అయితే ఆమె బీసీలకు మద్దతుగా 42 శాతం రిజర్వేషన్లు వారికి దక్కాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో ఆ రిజర్వేషన్ కోటాతోనే ముందుకు వెళ్ళాలని కూడా కోరారు.

దాంతో ఆమె బీసీలను దగ్గర చేసుకుని పార్టీ పెడతారు అన్న ప్రచారం నిన్నా మొన్నా దాకా సాగింది.ఇదిలా ఉంటే తాజాగా కవిత మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ తనకు మరింత దూరం పెరిగిందని సంకేతాలు ఇచ్చేశారు. తన మీద తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఖండించలేదని కూడా ఆమె ఎత్తి చూపారు. ఇక బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకుని రావడాన్ని ఆమె సమర్ధించారు. ఇది కరెక్ట్ నిర్ణయమే అని అన్నారు. ప్రస్తుతం ఈ ఆర్డినెన్స్ గవర్నర్ పరిశీలనలో ఉంది. తన మాదిరిగా ఆలోచించడానికి బీఆర్ఎస్ నేతలకు మరో నాలుగైదు రోజులు సమయం పట్టవచ్చు అని ఆమె అంటున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేయడం తప్పేనని ఆమె అంటున్నారు. బీసీలకు న్యాయం చేసే విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కరెక్ట్ గానే వ్యవహరించింది అని ఆమె అన్నారు.

బీసీలకు న్యాయం చేయాలంటే చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తీసుకుని రావడం కంటే ఇపుడు మేలైన మార్గం ఏమిటి అని ఆమె అంటున్నారు. ఆ విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసింది రైట్ అనేశారు. తాను ఈ విషయంలో న్యాయ నిపుణులతో చర్చించిన మీదటనే ఈ ఆర్డినెన్స్ కి మద్దతు ప్రకటించాను అని ఆమె అన్నారు. బీఆర్ఎస్ నాయకులు తన దారికి రావాల్సిందే అని ఆమె అంటున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ అంటే ఒంటి కాలి మీద లేచే బీఆర్ఎస్ లో అందునా కేసీఆర్ కుమార్తెగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఒక నిర్ణయం బాగుందని బాహాటంగా సమర్ధించడం అంటే కవిత ఆలోచనలు వ్యూహాలు ఏమిటి అన్న చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ దే తప్పు అని ఆమె చెప్పడమూ ఆలోచించాల్సిందే అంటున్నారు.ఇదిలా ఉంటే లిక్కర్ స్కాం లో గత ఏడాది తీహార్ జైలుకు వెళ్ళి వచ్చిన కవిత నాటి నుంచే పార్టీ తీరు మీద అసహనంగా ఉంటున్నారు అని అంటున్నారు.

తనకు పార్టీలో మద్దతు దక్కడం లేదని ఆమె ఆవేదన చెందుతున్నారు అని అంటున్నారు దాంతో ఆమె తన దారి తాను చూసుకుంటున్నట్లుగానే కనిపిస్తోంది. ఆమె తాజాగా కాంగ్రెస్ ని పొగడం తో ఆమె ఆ పార్టీ పట్ల సాఫ్ట్ కార్నర్ తో ఉన్నారా అన్నది చర్చగా ఉంది. కాంగ్రెస్ మహా సముద్రం. జాతీయ పార్టీ. అక్కడ అవకాశాలు బాగానే ఉంటాయి. పైగా కవిత కేసీఆర్ కుమార్తె కావడంతో ఆమె వస్తే కనుక ప్రయారిటీ బాగానే ఉంటుంది అని అంటున్నారు. అయితే సొంతంగా పార్టీ పెట్టి ముందు తన బలాన్ని నిరూపించుకున్న తరువాత అపుడు కాంగ్రెస్ లో చేరేందుకు చూస్తే రాజకీయ లాభం బాగా ఉంటుందని కవిత ఆలోచిస్తున్నారా అన్నది మరో చర్చగా ఉంది ఏది ఏమైనా కవిత మా ఇంటి ఆడపడుచు అయినా రాజకీయంగా ఆమె కాదని కల్వకుంట్ల ఫ్యామిలీ డిసైడ్ అయిన రోజునే కవిత అసలు రాజకీయం మొదలవుతుందని అంటున్నారు. జరుగుతున్న పరిణామాలు చూస్తే ఆ రోజు ఎంతో దూరంలో లేదని అంటున్నారు.

## ఆగని రేషన్ బియ్యం అక్రమ రవాణా .."దయలేనిదత్తు" పై అందరూ దయ చూపడమేనా..?

మొదటిపేజీ తరువాయి

ప్రధాన దళారీ దయలేని దత్తు జేబులు నింపుతున్నాయనేది అక్షర సత్యం.

అడ్డుకట్ట ఎలా? చర్యలు ఏవి?...

పేదవారికి చెందవలిసిన రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ 5 కిలోలు చొప్పున అందిస్తుంది, పేద ప్రజల ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో తెల్ల రేషన్ కార్డుల దారులకు ప్రతి నెల బియ్యం, పంచదార, ఇతర నిత్యావసరాలు అందిస్తుంది. అంతా బాగానే ఉన్న ఈ రేషన్ బియ్యం వెనుక ఓ భారీ మాఫియా విస్తరించింది... ఆ మాఫియా డానే మన రామచంద్రుడు, ప్రధాన సూత్రధారి దళారీ దయలేని దత్తు.ఈ రేషన్ బియ్యం కడు పేదరికంలో ఉన్నవారు మాత్రమే తింటున్నారు, కొంచెం ఆర్ధిక స్థోమత ఉన్నవారు మధ్యతరగతి వారు ఎక్కడ సరఫరా చేస్తున్నారో అక్కడే అమ్మకాలు చేస్తున్నారు.ఇక అక్కడ నుండి ఈ బియ్యం అక్రమ రవాణా మొదలవుతుంది,దీనికి అడ్డుకట్ట వెయ్యాల్సిన వీఆర్వోలు,సి.యస్.డి.టి తాసీల్దార్లు తగిన చర్యలు తీసుకోవడం లేదన్నా ఆరోపణలు ఉన్నాయి.

టచ్ చేస్తే టార్చారేనా?....

ఈ రేషన్ బియ్యం డాన్ గా పేరొందిన రామచంద్రుడిపై ఇప్పుడు వరకు ఎన్ని కేసులు ఉన్నాయి? ఎంతమంది విలేకరులను బెదిరించాడు, ఎదురు వెళ్తే అంతే సంగతులు అనే విధంగా,టచ్ చేయాలంటే టార్చర్ చూపించే తీరుగా ఇతగాడి లీలలు ఉంటాయంటున్నారు బాధిత సభ్యులు.ఆవు చేలో మేస్తే దూడ గట్టు మీద మేస్తదా అనే చందంగా *ప్రధాన దళారీ దయలేని దత్తు తీరు ఉందనే ప్రచారం జరుగుతోంది. అందుకేనేమో ప్రభుత్వ అధికారులు సైతం మిన్నకుండిపోతారనే వాదన కూడా ఉంది.

పట్టుబడేది క్వింటాలు - తరలిపోయేది టన్నుల్లో...

సేకరించిన రేషన్ బియ్యం ఒక పక్క ప్రణాళిక ఒక డంపు చేసి వాటిని చిన్న వాహనాలు బడా దోస్తు,టాటా ఇంట్రాల ద్వారా పెద్ద వాహనాలలోకి తరలించి అక్కడ నుండి జాతీయ రహదారి మీదుగా కాకినాడ పోర్టుకు తరలిస్తారు, ఈ క్రమంలో ఎప్పుడు కూడా చిన్న వాహనాలలో దొరికేది క్వింటాలే. తరలిపోయేది మాత్రం టన్నుల్లో...తరలిపోయిన సరుకు ఇటీవల కాలంలో కాకినాడ పోర్టులో కంటైనర్లో విదేశాలకు తరలిస్తుండగా ఉప ముఖ్యమంత్రి సీజ్ ది షిప్ అన్నారు.అలా అన్నారే తప్ప అవి ఆచరణలో కి వచ్చిన దాఖలాలు ఏ మాత్రం కనిపించడం లేదన్న అపవాదు ఉపముఖ్యమంత్రి మూట గట్టుకుంటున్నారు. అలా అనడం ఆ ఆదేశాలతో బియ్యం అక్రమ రవాణా రాష్ట్రం అంతా తేటతెల్లమయినది, వేల కోట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము,టన్నుల కొద్ది రేషన్ బియ్యం రూపంలో పక్కదారి పడుతుందనేది వాస్తవంగా నిలుస్తోంది.

ఎమ్మెల్యే ఆదేశాలకు విలువేది?ఆయన మాటంటే లెక్కలేదా?...

స్థానిక చింతలపూడి శాసనసభ్యులు ఈ అంశంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారిచేసినట్లు తెలుస్తోంది, నియోజక వర్గ స్థాయిలో తప్పు చేసే అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహారించాలని తెలిపినట్లు తెలుస్తోంది..అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి... "రేషన్ డాన్ రామచంద్రుడు",ప్రధాన అక్రమ "దళారుడు దయలేని దత్తు"రేషన్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తారోలేదో?మరి

## నా ప్రేమ నవపారిజాతమంటూ...!

మొదటిపేజీ తరువాయి

ప్రియ సుప్రభాతంవేదంలో స్వరంలా స్థిరంగా సాగాలి సుఖంగా శుభంగాస్నేహంలో యుగాలే క్షణాలై నిలవాలి వరాలై నిజాలైగతజన్మ బంధాలు నేడు జతకూడి రావాలి తోడుగగనాల పందిళ్ళలోన సగభాగమవుతాను నీకుఇక సుముహుర్త మంత్రాలలోన శృతి చేయి అనురాగ వీణనా ప్రేమ నవ పారిజాతం పలికింది ప్రియ సుప్రభాతంఈనాడే ఫలించే తపస్సే ప్రేమించి వరించే వయస్సేలొకాలే జయించే మనస్సే నీ కోసం నిజంగా జపించేసరసాల సమయాలలోన మనసార పెనవేసుకోనాఅణువైన నా గుండెలోన కడదాక నిను దాచుకోనాఇక సిరిమల్లె తలంబ్రాలలోన నా పరువాలు పండించుకోనానా ప్రేమ నవ పారిజాతం పలికింది ప్రియ సుప్రభాతంనీ ఎద వీణపై మన కథ మీటగానీ ఎద వీణపై మన కథ మీటగాఅనురాగాల రాగాన్నై రానా నూరేళ్ళ బంధాన్ని కానా"అంటూ ఈ పాచిపోయిన పారిజాతం ఎంతమందిని ముంచిందో తెలిస్తే సభ్య సమాజం సిగ్గుతో తల దించుకోవాలో లేక తలే లేకుండా పోతుందో అర్థం కాని పరిస్థితి. ఇది ఒక యదార్థ గాథ అయిన అక్కడ ప్రపంచానికే తెలిసి మిగిలిన ప్రపంచం ఆలోచింప చేసే అంతులేని వింతయిన కథ.ఇందుకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే కొందరు అవాక్కువటం ఒక ఎత్తయితే మరికొందరు మనో వేదనతో మత్తులోకి పోయి మతి సరిగా లేక మూడుపదుల అనుభవం లో పరాబవాలు ఎదురై చివరికి ఈ పరిస్థితి ఏ దారికి తీస్తోందోనన్న సందేహం లో ఉండగా ఉన్న రాళ్లన్ని రంగు రాళ్ళని తెలిసి పోయి ఆ రంగుల ప్రపంచమే నా ప్రపంచమని ఎన్నో పడరాని పాట్లు పడి పగలు రేయి పడి పడి ఉప్పలపాడు మూలపాడు దాకా తిరగని పాడు చేయని పాడు పనులెన్నో చేసి చివరికి చిన్నదాని చిట్టా తెలుసుకుని చిన్న మెదడు చితికి పోయి ఒకడు ఉంటే ఈ చిత్రాలు చూస్తూ ఒక షిప్ వేస్తూ చల్లగా చర్చలు జరుపుతున్నారు కొందరు పాడు బడ్డ బంగ్లాలో. ఒక ప్రవాహం లా సాగుతున్న రంగుల ప్రపంచంలోకి తానొక పారిజాత పుష్పముని పరాయి దేశంలో పడిన పాట్లన్నీ పైకి కనబడకుండా ప్రవేశించింది.

అలా ప్రవేశించ గానే అక్కడున్న స్వరమాంత్రికుడు స్వరాల మాటున నరాలు చూసే వాడి వడిలో వాలిపోయి ఏవో కొన్ని స్వరాలు పలకటం నేర్చుకున్నది.ఆ స్వరాలతో పాడు పడటానికి సిద్ధంగా ఉన్న బంగ్లాలో కి అడుగుపెట్టగానే అక్కడ అందానికి ఆనందానికి తేడా తెలియని అజ్ఞానులు ఆహా అనిమురిసి పోయారు.ఇలా ఉండగా శ్రీకాకుళం చిన్నోడు చిత్రాలు తీస్తున్నాడంటూ వాడి దగ్గర లేని చిత్ర విచిత్రాలు చూపించడం చూసిన ఈ పారిజాతం నా ప్రేమ నవపారిజాతమంటూ నవ్వులు పూయించింది. ఆ నవ్వులు కాస్త నాటకీయ పరిణామాల మధ్య నిండు గర్భాన్ని రెండు సార్లు తెచ్చి పెట్టాయి. చివరికి ఆ గర్భాలు కరిగిపోయాయి..వాడు గగనంలో నున్న పారిజాతాల దగ్గరికి చేరుకున్నాడు. ఆయితే ఈ పారిజాతంకు ముందు బడ్డి కొట్టు మంచి హుషారు గా ఉండి బ్రతకు దగ్గ బజారు పనులు చేస్తూ పైకి కనపడకుండా అన్ని చక్క బెట్టుకుంటూ ఉంది ఇప్పటికి. ఇలా శ్రీకాకుళం చిన్నోడి చితి ఆరక ముందే పుండు పుట్టిన వాడు ఒకవైపు రంగురాల్లోడు మరోవైపు వై ఫై లాగా పారిజాతం ప్రేమలో మునిగిపోయారు. ఇంకేముంది ఒకరికి తెలియకుండా ఒకరితో 20వ శతాబ్దం సినిమా లాగా రాగాలు అనురాగాలు ,ఎదవీన ఆ వీణ ఒకటి కాదు అన్ని వీణలు మ్రోగించి వారిని ఈ పారిజాతం ప్రేమలో మునిగిపోయెలా చేసింది.ఇదంతా నిజమని నమ్మిన పుండు పుట్టిన వాడు పది సంవత్సరాలుగా వీడే సర్వస్వమని నమ్మి పర్సులో డబ్బులు పెట్టి పరాయి పారిజాతాలతో సెల్ఫీ ఫోటోలు ఉన్నా పోనీ అని అనుకున్నా కానీ ఈ నవ పారిజాతం ప్రేమలో పాచిపోయి పెరుగన్నం తినిపించి పెళ్ళాం కంటే ఎక్కువగా చూసుకున్న దాని మీద మోజు తీరిందని పట్టుచీరకు డబ్బులిచ్చి ఈ పారిజాతం మీదకి ఉసి గొల్పి దానికి తోడు బడ్డి కొట్టు ,మరి కొందరు బలం చేకూర్చగానే శివంగి లాగా చిర్రెత్తి పోయి పారిజాతం పై పగలగొట్టి పడరాని పాట్లు పడుతూ పుండు పుట్టిన వాడి ప్రేమ ఈ పారిజాతం కోసమని తెలుసుకుని అయ్యో అని ఆవేదన చెందిన ఆ కూలిపోయే కోట నుండి కనీస సహాయం రాకపోయింది.ఇక ఇదంతా నవ పారిజాతమని నమ్మిన రంగురాల్లోడు రాత్రి పగలు పారిజాతమే ప్రపంచంగా తిరిగి పెళ్ళాం పక్కన ఉండగానే దాబాపై ఉంటూ రాజుగారి పాలెం, ఉప్పలపాడు మూలపాడు ఒకటేమిటి అన్ని పాడులు తిరిగి ఈ ప్రేమ కోసం పురుగు మందు బాటిల్ ఫోటో పంపిన ఈ పారిజాతం ప్రేమ అప్పటికే ఇంకొక ఎదవీన పై రాగాలు వినిపిస్తూ ఉండి పోయింది. ఇది చూసి తట్టుకోలేక రంగురాల్లోడు రండి రండి అని బడ్డీకొట్టు ఇంటిలోకి దూరి వాడి బ్రతుకు బజారు పాలు చేసుకుని ఇప్పుడు అటు ఆ పారిజాతం ప్రేమ మరువలేక ఇటు బడ్డి కొట్టు లో చిక్కుకుని కొట్టుమిట్టాడుతుంటే ఈ పారిజాతం మాత్రం ఏ ఎదవీణ మ్రోగిస్తే బాగుంటుందని వెతికి ఇంకొక చోట వీణ వాయిస్తూ ఉంది....

ఈ కథకు ముగింపు లేదు ..ఇంకా ఉంది..

## రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి ఎన్నటికీ మరువలేనిది

ప్రజాభూమిప్రతినిధి,నందికొట్కూరు :

రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తిని జీవితంలో ఎప్పటికీ మరవలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చరిత్రలోనే ఇదొక శుభదినం అని తెలిపారు. హంద్రీనీవా పేజ్-1లో భాగంగా పూర్తైన కాల్వలకు నంద్యాల జిల్లా, మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి గురువారం నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారులతో సమావేశమైన ముఖ్యమంత్రి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. సీమ కరవు, కష్టాలు తెలిసిన వాణ్నిసీమలో జన వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకేశామని ముఖ్యమంత్రి అన్నారు. సీమ దశను మార్చేది నీళ్లేనని స్పష్టం చేశారు. ‘నాలుగు సార్లు సీఎంగా నేను ఎన్నో కార్యక్రమాలు చేశాను. నేను ఈ ప్రాంతంలోనే పుట్టి , పెరిగాను. సీమ కరువు, కష్టాలు తెలిసిన వాణ్ని. ఆనాడు అనంతపురం జిల్లాలో వేరుశెనగ పంట ఎండిపోతే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చాను. సీమలో కరువు వల్ల పశువులకు గడ్డి కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొంటే వేరే ప్రాంతాల నుంచి గడ్డి తెచ్చి ఆ పశువులను కాపాడాం. ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా, ఎడారిగా మారిపోతుందని..ఎవరూ కాపాడలేరని బాధపడే పరిస్థితి ఉంది. రాయదుర్గం ఎడారిగా మారుతుంటే వందల కోట్ల ఖర్చుతో అనేక కార్యక్రమాలు చేశాం’ అని సీఎం అన్నారు. సీమ చరిత్రను తిరగ రాసిన వ్యక్తి ఎన్టీఆర్ ఎన్టీఆర్ కరువు సీమ చరిత్రను తిరగరాశారని సీఎం అన్నారు. అప్పట్లో కొందరు సీమకు నీరు రావన్నారని మరికొందరు రాజకీయాలు చేశారని మండిపడ్డారు. ‘ఆనాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్ . ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో జరిగిన చర్చలో నా సీమకు నీరిచ్చాకే చెన్నైకి నీరు ఇస్తానని తేల్చి చెప్పారు. 1995లో నేను ఉరవకొండలో హంద్రీనీవాకు శ్రీకారం చుట్టాను. అందరూ అసాధ్యం అనుకున్నారు. కాల్వలు వెడల్పు చేయకపోతే చివరి భూములకు నీరు అందదనే ఉద్దేశంతో 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రూ.3,890 కోట్లు విడుదల చేశాను. 100 రోజుల్లో పనులు పూర్తి చేసి పంప్ లు ఆన్ చేశాం. మరో 15 రోజుల్లో చివరి వరకూ నీళ్లిచ్చి అన్ని చెరువులు నింపే బాధ్యత నేను తీసుకుంటా’ అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇదీ ...సీమపై మా కమిట్ మెంట్హంద్రీనీవా ఫేజ్-2 కూడా పూర్తయితే 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ముఖ్యమంత్రి వివరించారు. దీన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, ఇది రాయలసీమపై టీడీపీకి ఉన్న కమిట్ మెంట్ అని అన్నారు. ‘3,850 క్యూసెక్కుల నీరు అంటే దాదాపుగా 4 టీఎంసీల నీరు ఈ కాల్వ ద్వారా తీసుకెళ్లవచ్చు. 40 టీఎంసీల నీరు తీసుకెళ్లేందుకు అవకాశం వచ్చింది. ఈ శుభ సందర్భంలో రైతన్నలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అలాగే మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, నిర్మాణ సంస్థలకు అభినందనలు. GOOD JOB AND BIG CONGRATULATIONS చెబుతున్నాను. ఎవరైనా ఒక మంచి పని చేస్తే దాన్ని మనం గుర్తించాలి. మీ అందరి పట్టుదల, కృషి, చిత్తశుద్ధి వల్లే ఇది సాధ్యమైంది. సీమ చరిత్రలో 6 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని ధైర్యంగా చెబుతున్నాం. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్ నింపుతాం’ అని వివరించారు. త్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పూర్తి చేస్తాంత్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పనుల పూర్తి చేసి సత్యసాయి జిల్లాలో ఉన్న మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లు, అన్నమయ్య జిల్లాలో ఉన్న శ్రీనివాసాపురం, అడివిపల్లి రిజర్వాయర్లను నింపుతామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ‘నాకు సవాళ్లు కొత్త కాదు. ఒక పని మొదలెడితే అది అయ్యేదాకా నిద్రపోను. అది నా లక్షణం. బెంగుళూరు నుంచి అనంతపురానికి కియాను రమ్మంటే నీరు లేకుండా ఎలా పరిశ్రమ పెట్టాలన్నారు. 8 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్ , కాల్వలు పూర్తి చేసి కియా మోటార్ పరిగెత్తించాను’ అని ముఖ్యమంత్రి తెలిపారు. 6 లక్షల ఎకరాలకు సాగు...33 లక్షల మందికి తాగునీరుహంద్రీనీవా కాల్వల విస్తరణతో నెలకు 4.27 టీఎంసీల చొప్పున 4 నెలల కాలంలో అదనంగా 17 టీఎంసీల నీటిని తరలిస్తామని సీఎం స్పష్టం చేశారు. దీంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ‘ఫేజ్ 1 ద్వారా కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలకు మొత్తంగా 1,98,000 ఎకరాలకు నీరు అందుతుంది. ఫేజ్ 2తో అనంతపురం జిల్లాలో మరో 33,617 ఎకరాలు, సత్యసాయి జిల్లాలో 1,93,383 ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు... మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. రెండు దశలు పూర్తి చేసి...ఉమ్మడి కర్నూలు, అనంత పురం, కడప, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 6 లక్షల ఎకరాలకు నీరు అందిస్తాం. 33 లక్షల మందికి తాగునీటి సరఫరాకు అవకాశం కల్పించామంటే ఇది నా జీవితంలో మర్చిపోలేను. నందికొట్కూరులో నుంచి హంద్రీనీవా నీటిని చిత్తూరుకు తీసుకెళ్తానంటే కొందరు ఎగతాళి చేశారు. ఎన్టీఆర్ కలను తెలుగుదేశం పార్టీ నెరవేర్చింది’ అని సీఎం చెప్పారు. ఒక్క ఛాన్స్ ఇస్తే బాదుడు, నరుకుడేఒక నేత ఒక్క ఛాన్స్ అన్నందుకు ప్రజలు అందరూ ఏమారారని, ఒక్కఛాన్స్ ఇస్తే బాదుడే బాదుడు, నరుకుడే నరుకుడు అన్నాడని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ‘రాజకీయాల్లో కొన్ని విలువలు ఉంటాయి. నేను 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. నేను ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ఒక ప్రాజెక్టు కట్టాలి, ఇండస్ట్రీ తేవాలి. రోడ్డు వేయాలి , యువతకు ఉద్యోగాలు కల్పించాలి, జీవన ప్రమాణాలు పెంచాలని ఆలోచించాను. 2014- 19 మధ్య సీమ ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. కొందరు సీమ గురించి మాట్లాడతారు. కుల, మతాలను రెచ్చగొడతారు. గత ఐదేళ్లలో కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఎవరు సీమకు మంచి చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలి‘ అని సీఎం సూచించారు. ప్రాజెక్టులు నింపడమంటే సినిమా సెట్టింగ్ కాదు‘2018లో హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి 3,850 క్యూసెక్కుల నీరు వెళ్లేందుకు టెండర్లు పిలిచానని, ఇంతలో ప్రభుత్వం మారి టెండర్లు క్యాన్సిల్ రద్దు చేసింది సీఎం గుర్తుచేశారు. ‘3,800 క్యూసెక్కులు కాదు ఏకంగా 10 వేల క్యూసెక్కులు నీరు తీసుకెళ్తామని గొప్పలు చెప్పారు. చివరకు రూ.10 పైసలు కూడా ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేయలేదు. కుప్పంలో పెద్ద డ్రామా చేశారు. కాల్వల్లో చుక్క నీరు లేదు. సినిమా సెట్టింగ్ వేశారు. షూటింగ్ మొదలెట్టారు. నీరు వచ్చినట్టు ట్రాక్టర్లు తెచ్చారు. వాళ్లు వెళ్లిపోగానే నీరు ఆగిపోయింది. ఈ డ్రామాలు మనకు అవసరం లేదు’ అని సీఎం అన్నారు. ఈ ఏడాది కుప్పానికి - వచ్చే ఏడాది తిరుపతికి నీరురాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేసిన ఘతన తెలుగుదేశంపార్టీది అయితే...వాటిని చెడగొట్టిన పాపం వైసీపీదేనని సీఎం విమర్శించారు. ‘హంద్రీనీవా,పోతిరెడ్డి పాడు, ముచ్చుమర్రి, గండికోట సహా అన్ని ప్రాజెక్టులను మనమే ముందుకు తీసుకెళ్తాం. నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. ఈ ఏడాది మనకు సకాలంలో వానలు పడలేదు. దీనివల్ల ఇబ్బందులు వచ్చాయి. కర్ణాటక, మహారాష్ట్రలో పడిన వానలతో జూలైలోనే శ్రీశైలానికి నీరు వచ్చింది. కాల్వలకు నీరు వదిలాం. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేసుకోగలిగితే రాష్ట్రానికి కరువు రాదు. పట్టిసీమతో సాగర్ నుంచి వచ్చే నీటిని శ్రీశైలంలో పొదుపు చేసి కృష్ణాడెల్టాకు నీరిచ్చాం. 120 టీఎంసీల నీరు సీమకు వదిలాం. సీమలో ఉండే అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. ఈ సారి వర్షాకాలం కంటే ముందే జలాశయాల్లో నీరు ఉంది. రాబోయే రోజుల్లో సీమను రతనాల సీమగా మారుస్తామనే ధైర్యమొచ్చింది. శ్రీశైలం నుంచి ఒక కాల్వ ఎస్ ఆర్ బీసీ, ఇంకో కాల్వ ముచ్చు మర్రి , మరో కాల్వ మల్యాల హంద్రీనీవా వస్తుంది. ఎస్‌ఆర్ బీసీ నుంచి వచ్చేది నేరుగా బనకచర్ల వెళ్లి అక్కడి నుంచి తెలుగుగంగ ద్వారా సోమశిల , కందలేరుకు వెళ్తుంది. హంద్రీనీవా ఇక్కడి నుంచి అనంతపురం కలుపుతూ కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆలూరు కి నీరిచ్చి నేరుగా చిత్తూరు గొల్లపల్లి, శ్రీనివాస పురం వరకు వెళుతుంది. పెన్నా నదిపై పీఏబీఆర్, మిడ్ పెన్నార్, చాగల్లు బ్యారేజ్ కానీ, ఆ కింద పైడిపాలెం, సీబీఆర్, సర్వారాయ్ సాగర్ వస్తాయి. ఇంకోవైపు నేరుగా నగరి, గాలేరుపైన గండికోట, అవుకు దానిపై మైలవరం వంటి ప్రాజెక్టులు వస్తాయి. భవిష్యత్ లో ఇక్కడి నీరు 600 కిలోమీటర్లలు ప్రయాణించి తిరుపతి వెళతాయి’ అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దేవుళ్లనూ అనుసంధానం..జలహారతిశ్రీశైలం మల్లన్న దగ్గర నుంచి ప్రారంభమైన కృష్ణా జలాలు సాక్షాత్తు ఏడుకొండలవారి పాదాల చెంతకు వెళ్తాయని ముఖ్యమంత్రి అన్నారు. రైతుల కష్టాలు తీర్చడమే కాదు.... ఇద్దరు దేవుళ్లను కూడా అనుసంధానం చేసి జలహారతి ఇస్తున్నామని తెలిపారు. ‘రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సీమకు నీరు ఇస్తానంటే ...ఆనాడు నాయకులు కృష్ణాకు నీరు నిలిపేసి మాకిమ్మన్నారు. తెలంగాణతో జగడం అవసరం లేదునదీ జలాల విషయంలో ఢిల్లీలో జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నీటి వివాదాలపై చర్చలు జరిగాయని, ఈ సందర్భంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## కోర్టు ప్రాంగణంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం
### వియంసి కమిషనర్కు వినతి పత్రం అందజేసిన బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ కే భాష



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
సిటీ సివిల్ కోర్టుల ఆవరణలోని పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని కోరుతూ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బార్ అధ్యక్షుడు ఏకే భాషా ఆధ్వర్యంలో మంగళవారం మున్సి పల్ కమిషనర్ ధ్యానచంద్రను కలిసి విన్నవించారు. కోర్టు ఆవరణలో పారిశుధ్యం చాలా ఉందని అధ్వానంగా న్యాయవాదులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 19న శుభ్రత–పరిశుభ్రత కార్యక్రమం జిల్లా కోర్టు ఆధ్వర్యంలో జరుగుతుందని న్యాయవాదులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని, అదే రోజు సిటీసివిల్ కోర్టులో వున్న చెత్తనంతటిని శానిటరీ సిబ్బందితో పరిశుభ్రం చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్ష, కార్యదర్శులు ఏకే భాషా, కేవీ రంగారావు, కోశాధికారి కనిశెట్టి రంగారావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పిల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ టిడ్కో గృహాలు- ఏపీ టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



అర్హు లైన ప్రతి ఒక్కరికీ టిడ్కో గృహాలను అందజేస్తామని ఏపీ టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో 70 వేల మంది లబ్ధిదారులకు టిడ్కో గృహ సముదా యాలు అప్పగిస్తామని తెలి పారు. గురువారం ఆయన విశాఖ పర్యటన నిమిత్తం రావడం జరిగింది.విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆయనకు సాదర స్వాగతం పలికారు.అనంతరం ఆయన చిలకపేట, సి హార్స్ ప్రాంతాలలో పర్యటించారు.

అక్కడ టిడ్కో గృహా లను పరిశీలించారు. అనంతరం మాట్లాడు తూ గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టిడ్కో గృహాలు పూర్తి కాలేదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ టిడ్కో గృహాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. గృహాల కోసం డీడీల రూపంలో డబ్బు చెల్లించిన ప్రతి లబ్ధిదారుడికీ గృహాలు అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు.అర్హులైన పేద వాళ్ళందరికీ పక్కా గృహాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అనాలోచిత చర్యల వల్ల టిడ్కోఇళ్ల విషయంలో సమస్యలు నెలకొన్నాయని చెప్పారు.రూపాయికే టిడ్కోఇల్లు ఇస్తామన్న వైసిపి తర్వాత మాట తప్పిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అర్హులైన పేదవాళ్ళందరికీ ఇల్లు అందజేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు సాదిక్,వి. భాస్కర్, వసంత లక్ష్మి అలాగే శివప్రసాద్ రెడ్డి, కే.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## 32వ వార్డులో బాబు షూరీటి మోసం గ్యారంటీ...

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




దగా, మోసం వెన్నుపోటులో బాబుది 40ఏళ్ల అనుభవం ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయండి! మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి..వైఎస్ఆర్సిపి 32వ వార్డు అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై దక్షణ శ్రేణులతో కలిసి ఇంటింటా చంద్రబాబు అండ్ కో మోసాలను ప్రచారం చేశారు. అనంతరం వాసుపల్లి మీడియాతో మాట్లాడుతూ దగా, మోసం వెన్నుపోటులో బాబుది 40ఏళ్ల అనుభవం ఉందన్నారు. అదే అనుభవంతో ప్రజలకు సూపర్ సిక్స్ హామీలు పెట్టి సుమారు ఏడాదిన్నర గడిచినప్పటికీ ఒక్క హామీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇచ్చిన ఒక్క హామీ కూడా కోతలు పెట్టి సగం మంది అర్హులు కలిగిన పేదలకు వాతలు పెట్టారన్నారు. సంచలనాత్మకమైన నిర్ణయాలతో నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పథకాలు దేశానికే తలమానికంగా నిలిచాయన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా వైద్యాన్ని పేదలకు చేరవేసిన ఘనత వైయస్ఆర్సీపీ దేనన్నారు. నాడు నేడు లో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. అత్యధిక పేదలు, ముస్లిం మైనార్టీ, అట్టడుగు కులాలు ఉన్న తమ నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధి కుంటుపడిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని వాసుపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి రామానంద్ , జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, రాష్ట్ర ప్రజా విభాగం సెక్రటరీ రాజా బత్తుల భానుమూర్తి, సౌత్ అంగన్వాడి విభాగం అధ్యక్షుడు కొనతల కృష్ణవేణి, వార్డు యూత్ అధ్యక్షుడు కోటి, వైయస్సార్సిపి సీనియర్ నాయకులు సురపతి అప్పన్న, బాబుల శ్రీను, ఆదిబాబు, కుమారి, గోవిందు, గరికిన ఎల్లాజీ, జ్యోతి, నాగమణి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ నుండి రక్షణ కల్పించాలి
### రైస్ మాఫియా డాన్ పచ్చిగోళ్ళ కృష్ణమూర్తిపై చర్యలు తీసుకోవాలి
### పోలీస్ కమిషనర్ ను కలిసిన జర్నలిస్టుల సంఘాల జేఏసీ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

గాజువాక ప్రాంతం పిడిఎస్ రైస్ మాఫియా డాన్ అని పిలవబడే పచ్చిగోళ్ళ కృష్ణమూర్తి నుండి నేషనల్ న్యూస్ ఎక్ ప్రెస్ ఎడిటర్ కొయిలాడ పరుశురాంకు, అతని కుటుంబ సభ్యులకు ప్రాణహాని , అతను నుండి రక్షణ కల్పించాలని జర్నలిస్టుల సంఘాల ఐక్యవేదిక నాయకులు గురువారం విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా కంటకంగా మారిన పచ్చిగోళ్ళ కృష్ణమూర్తి అనేక అక్రమాలకు పాల్పడుతుంటాడని దానిపై వార్తలు ప్రచురించడంతో కక్షగట్టి గతంలో పరశురామ్ పై హత్యయత్నానికి ప్రయత్నించాడని కమి షనర్ కు తెలిపారు. ఆ సందర్భంగా గాజువాక పోలీసులు కృష్ణమూర్తి అతని కుమారుడిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆ కేసు హియరింగ్ కు వచ్చిన పిదప ఆ కేసును ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో మర్డర్ చేస్తానని పరశురామ్ పై బెదిరింపులకు పాల్పడ్డాడని ఈ సందర్భంగా కమిషనర్ కు తెలియజేశారు.గాజువాకలో కృష్ణమూర్తికి రౌడీ షీట్ ఉన్నందున అతను బారి నుండి అతనికి, కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పందించి గాజువాక పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇనిస్పెక్టర్ కు కృష్ణమూర్తిని బైండోవర్ కట్టి దర్యాప్తు చేయమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొయిలాడ,పరశురామ్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కె. రాము, లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, జాప్ జిల్లా అధ్యక్షుడు కె.ఎం.కీర్తన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కమల్ కుమార్, ఆరిలోవ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి రామరాజు, సీనియర్ జర్నలిస్ట్ గోగుల శ్రీనివాసరావు, ఎపియుడబ్ల్యూజే నాయకులు చంద్రమోహన్, హరినాథ్, నారాయణరావు, సామ్నా జిల్లా అధ్యక్షుడు కృష్ణ కిషోర్, ఎం. శ్రీహరి,సన్నీ, కోటి, సతీష్, రాజు, శివ, శివకుమార్, ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.





## సేవే కళ్ళే లలిత ట్రస్ట్ ప్రధాన ధ్యేయం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

పాయకాపురం,కళ్ళే లలిత ట్రస్ట్ ప్రతి నెల పేదలకు అన్నసమారాధన చేయడమే కాకుండ, సేవలోను ముందుంటుందని కళ్ళే ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. అజిత్ సింగ్ నగర్ కళ్ళే లలిత వీధిలో స్వర్గీయ కళ్ళే లలిత ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని వర్షిత(హనీ)కి సైకిల్ను ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అందజేశారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత మా కుటుంబం నుండి దూరం అయి 46నెలలు కావస్తున్నది.ఐనప్పటికీ పేదలను ఆదుకోవాలని ఆలోచనతో ప్రతి నెల ఇక్కడ అన్నసమారాధన నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే కరోనా సమయంలో అనేక మంది బాధితులకు అండగా నిలుస్తూ బియ్యం నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు.బుడమేరు వరద సమయంలో అనేకమందికి భోజన సదుపాయాలు కలిగించి, బియ్యం సరుకులు అందజేశామని ఆయన గుర్తు చేశారు.ఎండ, వాన, చలి



ఆనే బుతువులు లేకుండా నిరంతరం కళ్ళే లలిత వాటర్ కూలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి నిత్యం పేదల దాహార్తిని తీర్చడం జరుగుతుందని అన్నారు.చదువుపై శ్రద్ధ,ప్రతిభ కలిగి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో నా కుమార్తెలు సీతా మహాలక్ష్మి,జయదుర్గా, మేఘవాణిలు పలువురికి ఆర్థిక సహాయం చేస్తూ,మరో ఇద్దరికి సైకిల్ అందజేయడం జరిగిందని అన్నారు.ఎదుట వారికి సహాయ పడాలన్నదే స్వర్గీయ కళ్ళే లలిత యొక్క ముఖ్య ఉద్దేశమని ఆదిశగా ట్రస్ట్ బాటలు వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ముప్పూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోనీ మాట్లాడాలి: లోకేష్ ను విమర్శించే స్థాయి నీకు లేదు
### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

సతీష్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి లు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, మంత్రి నారా లోకేష్ ను విమర్శించే స్థాయి మీకు లేదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాస ప్రాంగణంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ సతీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఇష్టానుసారంగా మాట్లాడి తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. నువ్వు చేసిన అవినీతి అక్రమాలు బయట పెడితే ఒక్క క్షణం కూడా నువ్వు పాఠశాల నడుపుకునే ఉన్నారు. నువ్వు నడుపుతున్న పాఠశాలకు ఏమి అనుమతు లు ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. మేము తలుచుకుంటే ఒక్క క్షణంలో మీ పాఠశాల మూయించడం పెద్ద పనేం కాదన్నారు. జగన్మోహన్ రెడ్డి దగ్గర మెప్పుకోసం మీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. వైయస్ కుటుంబం చాలా మంచిది వైఎస్ జగన్మోహన్ రెడ్డి చాలా మంచివాడు, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటేనే రామరాజ్యం ఉంటుందని పెద్ద పెద్ద మాటలు మాట్లాడడం జరుగుతుందన్నా రు. సతీష్ రెడ్డి నీవు వైఎస్ కుటుంబ బాధితునివే అన్నారు. నీవు వైయస్ కుటుంబ సభ్యునివి కాద న్నారు. నువ్వు వారి కుటుంబంతో ఇబ్బందులు పడి, నీతో పాటు మేమంతా కూడా ఇబ్బందులు పడి కేసులు పట్టించుకుని , మానసికంగా కృంగి పోవడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఒత్తిడి వల్లనే మా మీద కేసులు పెట్టడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి నిన్న మాట్లాడు తూ అన్ని వ్యవస్థలను మేనేజ్ చేశారని అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఆరోజు మాపైన హత్య కేసులు పెట్టినప్పుడు న్యాయవ్యవస్థను మేనేజ్ విషయం వాస్తవ



కాదా అని ప్రశ్నిస్తున్న అన్నారు. ఆరోజు ఇక్కడ పనిచేస్తున్న కాంతిమతి అనే మెజిస్ట్రేట్ తో తప్పుడు డైడిక్లరేషన్ ఇప్పించి మాపైన హత్య కేసు పెట్టి ఆరు నెలలు జైల్లో పెట్టించడం జరిగిందన్నారు. 2019 నుండి2024 మధ్యకాలంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లోకేష్, సింగపూరు, మలేషియాకు ఎక్కడికి పారిపోలేదు అన్నారు. ఈ రాష్ట్రంలోనే ఉండి ఎదురొడ్డి పోరాడి ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తేవడానికి కుప్పం నుండి విజయనగరం వరకు పాదయాత్ర చేయడం జరిగిం దన్నారు. రాష్ట్రంలో గాని, కడప జిల్లాలో, పులివెం దుల నియోజకవర్గం లో ఎవరిని ఏ ఇబ్బందులు పెట్టామో చెప్పాలన్నారు. లిక్కర్ స్కామ్ లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మిధున్ రెడ్డిలను లోపల వేయడం తప్పని ప్రశ్నించారు. కుంభకోణాలు చేసిన వల్లపునేని వంశీని లోపల వేయడం తప్పని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీలో జరిగే సమాచా రమంతా నీకు ఎప్పటికప్పటికీ తెలుగుదేశం పార్టీ లో ఉన్న కోవర్టులు చేరవేయడం జరుగుతుందన్నా రు. నువ్వు బయట ప్రెస్ మీట్ లు పెట్టి టీడీపీ నాయకులను తిట్టి లోపలి నీ కోవర్టులుగా ఉన్న టిడిపి నాయకులతో జగన్మోహన్ రెడ్డిని తిడితేనే జగన్మోహన్ రెడ్డి దగ్గర ఉనికి ఉంటుందని చెప్పుకోవడం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు ఏదో విధంగా నా మీద కేసులు పెడితే జగన్మోహన్ రెడ్డి నన్ను బాగా గుర్తించుతారని చెప్పడం జరుగుతుందన్నారు. సతీష్ రెడ్డి నువ్వు ఏం మాట్లాడినా నీపైన కేసులు పెట్టే ప్రసక్తే లేదన్నా రు. మీ స్థాయి ఏంది, లోకేష్ స్థాయి ఏంది మీ స్థాయి తగ్గమాటలు మాట్లాడాలని ఆయన తెలిపారు. గతంలో జరిగిన కార్యకర్తల సమావే శంలో నీ లోపాయికారి ఒప్పందాలను మానుకో వాల సతీష్ రెడ్డి అని లోకేష్ చెప్పడం జరిగింద న్నారు. పులివెందులకు కృష్ణా జలాలు తీసుకొస్తానే ప్రతిజ్ఞ చేస్తే నీ మీద గౌరవంతో ఆరోజు చంద్రబాబు నాయుడు 650 కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇది చంద్రబాబు నాయు డు చేసిన గొప్పతనం కాదా అని ప్రశ్నించారు. నీకు అత్యంత సన్నిహితుడు గిడ్డంగి వారి పల్లె ప్రభాకర్ రెడ్డిని చంపింది ఎవరయింది నీకు తెలియదా అని ప్రశ్నించారు. నీకు ధైర్యం ఉంటే ప్రభాకర్ రెడ్డిని వైయస్ కుటుంబీకులు చంపించలేదని స్టేట్మెంట్ ఇవ్వాలన్నారు. లోకేష్ నామినేటెడ్ మంత్రి కాదన్నారు. ఈ రాష్ట్రంలో పోరాటం చేసి కార్యకర్తలకు ,నాయకులకు అండగా ఉండి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి తనంటే ఏందో రుజువు చేసుకొని శాసనసభ్యునిగా దాదాపు 90 వేల ఓట్ల పైన మెజార్టీతో మంగళగిరి నియోజకవ ర్గంలో గెలవడం జరిగిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో నాకు సంబంధం లేదని వెళ్ళిపోతే చంద్రబాబు నాయుడు మాట్లాడాలని పిలిపిస్తే నువ్వు రాని పరిస్థితుల్లో వేంపల్లి లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడి రెండు ఎంపీటీసీలు గెలవడం జరిగిందన్నారు. సతీష్ రెడ్డి ఇకమీదటైనా నోరుఅదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల రాఘవరెడ్డి, మైసూరా రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఓల్డ్ గెస్ట్ హౌస్ ప్రాంగణాన్ని పార్క్గా అభివృద్ధి చేస్తాం..హరీష్ బాబు
### సమస్య వినగానే స్పందించే ప్రభుత్వం అంటే ఇదే..హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల నిర్వహించిన పాదయాత్ర ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించింది. పాదయాత్ర సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ పరిష్కార చర్యలు ప్రారంభించింది. సిద్దయ్యగుట్ట ప్రాంతంలోని ఓల్డ్ మునిసిపల్ గెస్ట్ హౌస్ ప్రాంగణం నుండి విషసర్పాలు వెలువడుతున్నట్టు అక్కడి నివాసితులు మంత్రి కి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ప్రజల భద్రతను మొదటి ప్రాధాన్యంగా చూసే మంత్రి కుమార్ యాదవ్, సంబంధిత అధికారులకు తక్షణమే సూచనలు జారీ చేశారు,ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,మునిసిపల్ కమిషనర్ శ్రీ ప్రమోద్ కుమార్,ఆ ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్శన సందర్భంగా అధికారులు ఆ ప్రదేశాన్ని తక్షణ శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకూడదన్న లక్ష్యంతో ఆ ప్రదేశాన్ని ఒక చిన్న పార్క్గా అభివృద్ధి చేయడం,వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, సురక్షితమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం చేయడం కోసం అధికారులకు హరీష్ బాబు అనేక సూచనలు ఇచ్చారు.ప్రజల భద్రత



మరియు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వ యంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని తెలిపారు.మంత్రి పాదయాత్ర కేవలం సందర్శన స్థాయిలో నిలకడపడకుండా, ప్రజల సమస్యలు నేరుగా విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఒక ప్రజానుకూల మాదిరిగా నిలుస్తోంది అని అన్నారు.ప్రజల విశ్వాసానికి తగ్గట్టు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి సమస్యను చురుకుగా పట్టుకుని పరిష్కారం దిశగా అడుగులు వేస్తోందని ధర్మవరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా అధ్యక్షులు ఓబులేష్,ఓం ప్రకాష్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రిషి పాఠశాలలో విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణంలోని రిషి పాఠశాలలో విద్యార్థుల ప్రతినిధుల ఎన్నికలు ఉత్సాహ బరితంగా జరిగాయి. అనంతరం ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య స్ఫూర్తిలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడంలో ఈ ఎన్నికల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రతినిధి పదవుల కోసం పలువురు విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. అనంతరం ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ అందరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు బాధ్యతాయుత ఆలోచనలు ఇవి అలవర్చుకునేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్ భాస్కర్,సిఏఓ రవీంద్ర,వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎట్టకేలకు స్పందించిన అటవీ శాఖ...
### -అక్రమ కలపను తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పారిశ్రామిక వాడలో పలు పరిశ్రమలు అక్రమంగా కలపను తరలించి పరిశ్రమల్లో వినియోగిస్తున్నారు. ఈ విషయం ఎప్పటికప్పుడు ప్రజాభూమి ప్రత్యేక కథనం రూపంలో వెలుగులోకి తీసుకురావడం జరిగింది. ఎట్టకేలకు అటవీశాఖ అధికారులు స్పందించారు. గురువారం పారిశ్రామిక వాడలో అటవీ శాఖ అధికారులు కేశప్ప, రాహుల్ లు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రం నుండి గోళ్లాపురం పారిశ్రామిక వాడలోని టెక్స్ పోర్ట్ గార్మెంట్స్ పరిశ్రమ, ఫ్లోకెం




రసాయన పరిశ్రమలకు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న కలపను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనుమతులు లేకుండా పరిశ్రమలో కలపను వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## నేత్రదానం తో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణంలోనియాదవ వీధి (62 సం) వేల్పుమడుగు ఆంజనేయులు గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. తదుపరి యువర్స్ ఫౌండేషన్ వారు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి వారి కుటుంబ సభ్యుల సహకారంతో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి వై.కుల్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్



టెక్నీషియన్ జి.రాఘవేంద్ర,ఆప్తమలిక్ ఆఫీసర్ షేక్ సికిందర్ నేత్రాలను సేకరించడం జరిగింది. నేత్రదానానికి సహకరించిన సోదరులు వేల్పుమడుగు రాము స్టూడియో, ప్రసాద్ కు యువర్స్ ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ పాస్ట్ ప్రెసిడెంట్ వై కే. శ్రీనివాసులు,డాక్టర్. సుబ్బారావు,కేతా లోకేష్ పాల్గొన్నారు.

## మంగళగిరి జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 2వ రోజు జనవాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు హాజరై తమ సమస్యలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు.కార్యక్రమంలో జనసేన పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ పాల్గొన్నారు.

## ముందుగా ముంపుకు గురవుతున్న గ్రామాలను 41 కాంటూర్ లో కలపాలి

**రిలే నిరాహార దీక్షలు చేపడుతాం, నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం .అఖిలపక్షం.**





ప్రజాభూమి ,వేలేరుపాడు

మండలంలోని పలు గ్రామాలు గోదావరి వరదలకు ముందుగానే ముంపుకు గురవుతున్నాయని ఆయా గ్రామాలను 41 కాంటూర్ పరిధిలో కలిపి వెంటనే పునరావాసం కల్పించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఎర్రబోరు గ్రామంలో గురువారం అఖిలపక్షం నేతలు నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తాట్కూర్ గొమ్ము కాలనీ, నడిమిగుమ్ము ఎర్రబోరు, పాత పూచిరాల, మద్దిగట్ల తదితర గ్రామాలు 41 కాంటూరు పరిధిలో కలపాలన్నారు. 45 కాంటూరు పరిధిలో ఉండటం వలన పునరావసం ఆలస్యం అవుతుందని, అందువలన వాళ్ళు ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిర్వాసితులకు అఖిలపక్షం అండగా ఉంటుందని ప్రతి నిర్వాసితునికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. సోమవారం నుండి రిలే నిరాహార దీక్షల చేపడుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఎండి మునీర్, బాడిస రాము, సిపిఎం నాయకులు మడివి దుర్గారావు, దర్మల రమేష్, కాంగ్రెస్ నాయకులు కొల్లూరు సత్యనారాయణ, సమ్మయ్య, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు, ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు మోటార్ సైకిల్ ఇస్తే కేసులు నమోదు

**అసాంఘిక కార్య కళాభాలపైన ప్రత్యేక దృష్టి ఎస్సై చిన్నారావు**

ప్రజా భూమి, కామవరపుకోట



మైనర్లకు మోటారుసైకిడ్గానే ఇచ్చినట్లయితే తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేసుకున్నట్లు తడికలపూడి ఎస్ఐ చెన్నారావు చెప్పారు. తడికలపూడి లో రెండు కేసులు నమోదు చేశామని, కామవరపుకోటలో కేసు నమోదు చేశామని చెప్పారు. వివిధ మోటార్ సైకిల్ కు వివిధ రకాలైన ఆర్నెల్లు పెట్టుకొని ధ్వని కాలుష్యం చేసిన వారి పైన దృష్టి పెట్టామని చెప్పారు. కామవరపుకోట వీరభద్ర స్వామి గుడి వద్ద ఘర్షణలో 16 మందిని అరెస్టు చేశామని, 9 మందిని గుర్తించామని త్వరలోనే అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో ఎక్కడైనా మట్టి ఇసుక తోలకాలి జరిగితే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించామని, త్వరలోనే ఉమ్మడిగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బహిరంగ ప్రదేశాలలో మందుబాబుల ఆగడాలను తగ్గించామని చెప్పారు. ఆ సాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరిగితే ఒకటి ఒకటి రెండు కు కాల్ చేయాలని చెప్పారు. కాలేజీ పరిసర ప్రాంతాలలో ఇవి టీజింగ్ జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని దానిపైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే పలు పాఠశాలలలో 112 ఆయన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. రాత్రి సమయాలలో కామవరపుకోటలో గస్తీ పెంచినట్లు చెప్పారు.

## అప్పుడు అవినీతి.. ఇప్పుడు అడ్డంకులు సృష్టిస్తారా?

- **డంపింగ్ యార్డ్ విషయంలో చెత్త పనులు ఆపండి**
- **మాజీ ఎమ్మెల్యే అనంత, మేయర్ వసీంకు నగర టిడిపి నాయకుల వార్నింగ్**
- **ఇలాంటి చర్యలు మానుకోకపోతే... ప్రతి చర్యలు తప్పవని హెచ్చరిక**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి




అధికారంలో ఉండగా డంపింగ్ యార్డ్ విషయంలో అవినీతికి పాల్పడిన వైసిపి నాయకులు.. ఇప్పుడు అదే డంపింగ్ యార్డ్ ను ప్రజారోగ్యం దృష్ట్యా తరలిస్తుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో గురువారం వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, టిడిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ తరలింపునకు వేగంగా అడుగులు పడుతున్న నేపథ్యంలో బుధవారం కొందరు వైసిపి నాయకులు.. గ్రామస్తుల ముసుగులో ఆందోళనలు చేశారని విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు డంపింగ్ యార్డ్ అనంతపురం నగరానికి దూరంగా తరలిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అప్పటి నుంచి ఏడాది కాలంలో ఎన్నోసార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కలిసి విజ్ఞప్తులు చేశారన్నారు. ఇప్పుడు అన్ని అడ్డంకులు దాటుకుని డంపింగ్ యార్డ్ తరలిస్తున్న క్రమంలో వైసిపి నాయకులు కొన్ని గ్రామాల ప్రజలను రెచ్చగొట్టి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. డంపింగ్ యార్డ్ వలన అనంతపురం నగరంలోని కొన్ని కాలనీల ప్రజలు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే వాహనదారులు ఎన్ని ఇబ్బందులు పెడుతున్నారో ఇన్ని రోజులు చూశామన్నారు. గత 30 ఏళ్లుగా ఉన్న ఈ సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించబోతున్నారన్నారు. పతిత్ర ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి పేరు వస్తుందన్న దుగ్ధతో వైసీపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం కొందరు నాయకుల ద్వారా ఈ ఆందోళనలు చేస్తున్నారన్నారు. గతంలో డంపింగ్ యార్డ్ తరలించకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన వెంకట్రామిరెడ్డి నిస్సిగ్గుగా 2024లో ఎన్నికల బరిలో నిలిచారన్నారు. అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. అయినా ఆయన తీరులో మార్పు రాలేదన్నారు. మీరు చేయలేని పని ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్నారన్నారు. మేయర్ వసీం కు కనీసం దీని గురించి మాట్లాడే అర్హత కూడా లేదన్నారు. నాలుగేళ్ల పాటు మీరు అధికారంలో ఉండి చేసిన అవినీతి కార్యక్రమాల గురించి ప్రజలందరికీ తెలుసునన్నారు. ఇప్పటికైనా మీ కుట్రలు మానుకోకపోతే తెలుగుదేశం పార్టీ వైపు నుంచి కూడా ప్రతి చర్యలు ఉంటాయని టిడిపి నాయకులు హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ తరలించడం వల్ల అక్కడున్న గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని.. అసలు ఆ గ్రామాల పరిసరాల్లోనే డంపింగ్ యార్డ్ ఉండదన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను శుద్ధి చేస్తారని, ఇందులో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని గ్రామస్థులకు తెలుగుదేశం పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోకార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, పరమేశ్వర్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ లు మాట్లాడారు. టిడిపి నాయకులు జయరాం నాయక్, కరుణాకర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట రైతులకు తీరిన సాగునీటి కష్టాలు

**సీతంపేట కాలువకు నిర్మించిన సైఫన్, స్లూయిజ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.





గోదావరి జలాలకు పసుపు కుంకుమ సమర్పించి జలహారతి అందించి నీటిని విడుదల చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ "రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నామని, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో కనీసం కాలువలు, స్లూయిజ్లా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పాటు కనీసం ధాన్యం కొనుగోలు డబ్బులు కూడా ఇవ్వకపోవడం వంటి అనేక వైఫల్యాల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేయటంతో పాటు గ్రామాల్లోని రైతులకు కూడా సాగు నీరు అందించడంలో ఉన్న సమస్యలను అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. అందులో భాగంగానే టైలెండ్ లో ఉన్న సీతంపేట గ్రామానికి అటు పోలవరం రైట్ మెన్ కెనాల్ నుంచి కొప్పుల వారి గూడెం అవుట్ లెట్ ద్వారా గోదావరి జలాలను అందించడంతోపాటు కృష్ణా జలాలు సైతం విడుదల చేసే విధంగా సైఫన్ను నిర్మించి తద్వారా స్లోయిజ్ ద్వారా నీటి విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టామని, ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి దెందులూరు నియోజకవర్గ రైతులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నియోజక వర్గకూటమి నాయకులు నీటి సంఘాల అధ్యక్షులు, జల వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశానుసారం "నమస్తే డే కార్యక్రమం "

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



నమస్తే డే కార్యక్రమం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీల్లో పనిచేసే కార్మికులు ఆరోగ్యంగాఉంటూ జీరో మరణాల దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు ఆదేశానుసారం నమస్తే డే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చాంబర్లో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ నూర్జహాన్ పెదబాబు చేతుల మీదుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సెప్టిక్ ట్యాంక్లు మీద పనిచేసే కార్మికులకు పీపీ కిట్లు,యాప్రాన్లు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు అనారోగ్యానికి గురి కాకుండా ఉండాలని యాప్రాన్సు,హెల్మెట్,షూ,చేతిగ్లౌజులు,మాస్క్,కళ్లద్దాలుమొదలైనవి అందించా మన్నారు. వాటితో పాటు వారికి వృత్తిపరమైన ఫోటో గుర్తింపు కార్డులు,ఆయుష్మాన్ భారత్ బీమా కార్డులుఅందించామన్నారు.అదేవిధంగా వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంచే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన బెనిఫిట్స్ కాకుండా కార్పొరేషన్ పరంగా వారికి రావలసిన అన్ని బెనిఫిట్లు అందజేస్తున్నామని అదేవిధంగా ప్రైవేట్ ఆసు పత్రులు వారితో సంప్రదించి ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన టెస్టులతో పాటు క్యాన్సర్ సంబంధించిన స్క్రీనింగ్ టెస్ట్ లు వారికి చేయించడం జరిగిందని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. కమిషనర్ ఏ భాను ప్రతాప్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా హెల్త్ కవరేజ్ పొందవచ్చు అన్నారు కార్డు ఉపయోగించుకోవడం తెలియని వారు కార్పొరేషన్ లో సంబంధిత సెక్షన్ వారిని సంప్రదించి కార్డు ఉపయోగించుకోవాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జిచంద్రయ్య,ఎం.ఈ ఈ.సురేంద్రబాబు, కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు, జిన్నూరు కనక నరసింహారావు,దేవరకొండ శ్రీనివాసరావు,కర్రీ శ్రీనివాసరావు,బత్తిన విజయ్ కుమార్,కల్వకొల్లు సాంబ,పాము శ్యామ్యూల్,ఈదుపల్లి పవన్,ఉత్సల సుజాతసన్నీ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎం ఎస్ ఎం ఈ పార్కులు ఏర్పాటు కు చర్యలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి




రాష్ట్రంలో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎంఎస్ఎస్ఈ పార్కులు, స్వర్ణ ఆంధ్ర, పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్లోని విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు భూములను గుర్తించాలని, రోడ్లు, పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యా జీవితంలో ప్లాస్టిక్ వినియోగం ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం కారణంగా ఆరోగ్యంపై కలిగించే దుష్ప్రభాలపై ప్రజలకు అవగాహన కలిగించి, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమం కింద గుర్తించబడిన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సీఎస్ విజయానంద్ కు తెలియజేస్తూ జిల్లాలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో జిల్లాలోని కొన్ని గ్రామాల పనులలో స్థానిక అవసరాల ననుసరించి కొన్ని పనులు మార్పులు చేసి ప్రతిపాదనలు రూపొందించామని, వాటిని త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, డిఆర్డిఏ పీడీ విజయరాజు, సిపి ఓ వాసుదేవరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ బాబ్జి, డిపిఓ కె. అనురాధ, ఆర్ డబ్ల్యూ ఎస్ , ట్రాన్స్కో ఎస్ఈ లు త్రినాథ్ బాబు, సాల్మన్ రాజు, పరిశ్రమల అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, పాల్గొన్నారు

## రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని విధాలా ఏర్పాట్లు వెంటనే పూర్తి చేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 19వ తేదీన శనివారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను తిరుపతి నుంచి వర్చువల్ గా ప్రారంభించడం జరుగుతుందన్నారు. నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సెంటర్ ను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని, అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఆధార్ నమోదు చేపట్టాలి: డి ఆర్ ఓ మలోలా ఆదేశం

ప్రజాభూమి, అనంతపురము



జిల్లా వ్యాప్తంగా ఆధార్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఆధార్ నమోదు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే, అందుకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు తప్పవని జిల్లా రెవెన్యూ అధికారి కలెక్టర్ మలోలా హెచ్చరించారు.

గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఆధార్ నమోదు ప్రక్రియపై సమీక్షించారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ,

జిల్లా ఆధార్ పర్యవేక్షణ అధికారులు సమన్వయంతో మీ- సేవ , నెట్ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, అలాగే ఐదేళ్లలోపు పిల్లలకు ఆధార్ నమోదు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో మాండేటరీ బయోమెట్రిక్ 8,2002 దాకా ఐదు సంవత్సరాల వయసు నుంచి 17 సంవత్సరాల వయసు వరకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని పేర్కొన్నారు. ఆధార్ నమోదుకు సంబంధించి రాష్ట్రస్థాయిలో మన జిల్లా2 స్థానంలో ఉందని, 5.56. శాతం మాత్రమే పెండింగ్ ఉన్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు ఆధార్ నమోదు 100% పూర్తి కావాలని ఈ ప్రక్రియలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా 229 ఆధార్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. అందులో72 గ్రామ మరియువార్డుసచివాలయాలు, ఈ సేవ కేంద్రాలు,16,పోస్ట్ ఆఫీసులు9,.బిఎస్ఎల్ ఎన్ ఆఫీసులు 6 ,బ్యాంకులు 21 దాకా ఉన్నట్లు తెలిపారు. వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయా ల ద్వారా ఆధార్ నమోదు బయోమెట్రిక్ అప్డేట్ ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో 0-5 సంవత్సరాల పిల్లల జనాభా దాదాపు22,5335ఉండగా, ఈ ఏడాది జూన్ 30 తేదీ నాటికి 1, 75213 మందికి ఆధార్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు తప్పనిసరి అని అన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆధార్ అనుసంధానంగా ఉంటుందని వెల్లడించారు. ఇందులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్య, వైద్య ఐసిడిఎస్ ,గ్రామ, వార్డు సచివాలయ అధికారులు సమన్వయంతో ఆధార్ ప్రక్రియ నమోదు పూర్తి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఆధార్ పర్యవేక్షణ అధికారి నారపరెడ్డి, డిపిఓ ఏ.వో.

## ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాలుమేరకు తిరుమాలి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం భాగంగా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాల యొక్క విశిష్టతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి వీధి వీధికి తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల గురించి నాయకులు ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా కరపత్రాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ధనికుల వీరభద్రరావు యూనిట్ ఇంచార్జి పెంటకోట శ్రీధర్ కో యూనిట్ ఇంచార్జి తోట వీర గంగాధర్ 54 బూత్ కన్వీర్ వాయిలాటి రాంబాబు వారు తెలుగుదేశంపార్టీ గ్రామ ఎంపీటీసీ సభ్యులు పసల సూరిబాబు కో క్లస్టర్ ఇంచార్జ్ కోరుకొండ నూకరాజు తదితర కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## బంగారయ్య పేటలో సుపరిపాలన తొలి అడుగు

ప్రజా భూమి రౌతులపూడి



రౌతులపూడి మండలం, బంగారయ్యపేటలో "సుపరిపాలన – తొలిఅడుగు" పేరిట నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారాన్ని గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా సూచనలు మేరకు తెలుగు రైతు కార్యదర్శి దివానం మాజీ ఎంపీపీ ఇటంశెట్టి సూర్య భాస్కర రావు ఎంపీపీ రాజ్యలక్ష్మి పసగడుగుల వెంకటరమణ గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అలాగే పాంప్లేట్స్ పంచి ప్రజలకు వివరించడం జరిగింది.. ఈ పథకాలన్నీ మాకు అందుతున్నాయని అందరూ సంతోషం వ్యక్తంజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జంతువుల సంరక్షణ కోసం సొసైటీలను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలి.

**జంతు హింస నివారణ చట్టాల అమలులో అలసత్వం ఉండరాదు.**

**ఎస్ పి సి ఏ నియమాలను పాటించకుంటే కోర్టు ధిక్కరణ చర్యలు.**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధికారుల సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత.**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జంతువులపై హింసను నివారించడానికి సొసైటీలను ఏర్పాటు చేయాలన్న నిబంధనలను తప్పక పాటించాలని తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం %డ% రాష్ట్ర న్యాయ సేవల సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో గురువారంఎస్ పి సి ఏ (జంతువులపై హింస నివారణ కోసం సొసైటీల ఏర్పాటు, నియంత్రణ) నియమాలపై తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల అధికారులతో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ జంతువుల సంరక్షణ కోసం తప్పనిసరిగా సొసైటీలను, షెల్టర్ లను ఏర్పాటు చేయాలన్న హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలన్నారు. కొన్ని జిల్లాలలో సొసైటీలు, షెల్టర్ లు లేవన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం వీటి ఏర్పాటుపై దృష్టి సారించాలని చెప్పారు. వీటి కోసం అవసరమైన భూమి, నిధులు కేటాయించాల్సిందిగా ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. సొసైటీల వివరాలు, వాటి ద్వారా సంరక్షించబడిన జంతువుల సంఖ్య తదితర సమాచారాన్ని ప్రతినెల డి ఎల్ ఎస్ ఏ కు పంపాలన్నారు. హైకోర్టు తీర్పు లో సూచించిన జంతు సంరక్షణ చర్యలను తప్పక తీసుకోవాలన్నారు. చర్యలు చేపట్టకుండా ఉదాసీనత ప్రదర్శిస్తే కోర్టు ధిక్కరణ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. జంతువులకూడా హక్కులు ఉంటాయని, వాటిని తరలించేటప్పుడు పశుగ్రాసం, నీరు తప్పక అందించాలని చెప్పారు. వాహనాలలో కనీసం కదిలే అవకాశం కూడా లేకుండా, పరిమితికి మించి జంతువులను తరలించడం క్రూరత్వం కిందకు వస్తుందన్నారు. ఇలాఅక్రమంగా జంతువులను తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని పోలీస్, రవాణా శాఖలకు సూచించారు. రక్షించిన జంతువులను సంరక్షించడం సంబంధిత శాఖల బాధ్యత అని చెప్పారు. పట్టణాలలో జంతువులను రోడ్లపై విడిచిపెట్టరాదని యజమానులకు సూచించారు. గాయపడిన జంతువుల చికిత్స కోసం అంబులెన్సులు ఉన్నాయని, దీనికై 1962 నంబర్ ను సంప్రదించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి, ఏసీబీ కోర్టు జడ్జి ఎల్ వెంకటేశ్వర రావు, తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన, రంపచోడవరం రెవెన్యూ డివిజన్, పోలీసు, రవాణా, పశుసంవర్ధక, సమాచార పౌర సంబంధాలు, వాణిజ్య పన్నులు, పంచాయతీ, అటవీ, మార్కెటింగ్, పురపాలక శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళల భాగస్వామ్యంతో గ్రామ సమిష్టి పథక ప్రణాళికలు (వీపీర్పవి పి ఆర్ పి ) శిక్షణా కార్యక్రమం

### తూర్పు గోదావరి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్ వి వి ఎస్ మూర్తి.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

స్థానిక హుకుంపేట స్త్రీ శక్తి భవన్ కార్యాలయంలో గ్రామ సమిష్టి పథక ప్రణాళికలు (విలేజ్ పావర్టీ రెడక్షన్ ప్లాన్ %–% వి పి ఆర్ పి )పై శిక్షణా కార్యక్రమం జూలై 17వ తేదీ గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు, సంఘాల ఆధ్వర్యంలోని ఆదాయోపాధి కార్యకర్తలు, గ్రామ స్థాయి కార్యాచరణ బృందాలు పాల్గొన్నారు. గ్రామ వాస్తవ పరిస్థితుల ఆధారంగా అవసరాల గుర్తింపు, డేటా సేకరణ, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై వివరమైన శిక్షణ ఇచ్చారు.

డిజిటల్ మోడల్ యాప్ ద్వారా డేటా నమోదు, ఇంటర్వ్యూలు, సమగ్ర సమాచార సేకరణ వంటి అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పించబడింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ వి వి ఎస్ . మూర్తి సమీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళల అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, సమగ్ర గ్రామ అభివృద్ధికి దోహదపడే విధంగా వి పి ఆర్ పి ప్రణాళికలపై లోతైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియ చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏం . సంతోష్ కుమార్, జాతీయ టైరైనర్లు, రాష్ట్ర మరియు జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు, సేవా ప్రొవైడర్లు, బ్యాంక్ డీజీఏం , ఏజిఎమ్ లు, మాస్టర్ ఫ్యాసిలిటేటర్లు, మొత్తం 18 మండలాల నుండి వచ్చిన వలంటీర్లు పాల్గొన్నారు.






## గోకవరం సంజీవయ్య నగర్ లో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**అనంతరం సంజీవయ్య నగర్ కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమ నిర్వహణ**

ప్రజా భూమి జగ్గంపేట





గోకవరం సంజీవయ్య నగర్ కాలనీలో గోకవరం టౌన్ టిడిపి ప్రధాన కార్యదర్శి గున్నూరు లాజర్ ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ముందుగా లాజర్ సూర్యకుమారి దంపతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని సంజీవయ్య నగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ తెలుగువారి ఆరాధ్య దైవంనందమూరి తారకరామారావు విగ్రహాన్ని గున్నూరు లాజర్ సంజీవయ్య నగర్ లో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందనిఎన్టీఆర్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, గాజింగం సత్తిబాబు, ఉంగరాల రాము, పాలూరి బోసు బాబు, దాసరి సీతారామకృష్ణ, మంగ రౌతు రామకృష్ణ, పిల్లా చంటిబాబు, చింతల రవికాంత్, ఎస్ బాబు, గల్లా రాము, పులపర్తి బుజ్జి, పైల శ్రీను, ఆచంట రాజు, గుండా శివ ప్రసాద్, మోట పత్తి ఆనంద్, చీకట్ల రాజు, చింతాటి వెంకన్న, అధిక సంఖ్యలో మహిళలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోకవరం సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గాజింగం సత్తిబాబు

**భారీ ర్యాలీతో, వందలాది మోటార్ సైకిల్ తో ర్యాలీగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి వెళ్లి బాధ్యత స్వీకరించిన గాజింగం సత్తిబాబు**

ప్రజా భూమి జగ్గంపేట






గోకవరం సొసైటీ చైర్మన్ గా గోకవరం గ్రామానికి చెందిన గాజింగం సత్తిబాబు సభ్యులుగా కొత్తల వీర అప్పారావు, వాకాడ కాటమాస్వామి ప్రమాణ స్వీకారం గురువారం సూర్య ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా చైర్మన్ సత్తిబాబు ఇంటి వద్ద నుండి వందలాది బైకులతో, మంగళ వాయిద్యాలతో భారీ బాణాసంచా కాల్పులతో గోకవరం మండలంలోని కూటమి నాయకులు అందరూ భారీ ఊరేగింపుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, చైర్మన్ గాజింగం సత్తిబాబు ఓపెన్ టాప్ జీపు పై ప్రజలకు అభివాదం చేస్తూ గోకవరం సొసైటీ వద్దకు చేరుకున్నారు. అక్కడ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత సూర్య ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. అనంతరం వందలాదిగా తరలివచ్చిన అభిమానులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, చైర్మన్ సత్తిబాబును గజమాలతో సత్కరించి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో గోకవరం సొసైటీ చైర్మన్ నియమించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గోకవరం సొసైటీకి మంచి వ్యక్తులను ప్రీమియం కమిటీగా నియమించడం జరిగిందని సొసైటీని అన్ని రకాల గా అభివృద్ధి చేసే చైర్మన్ ఈరోజు బాధ్యతలు స్వీకరించుతున్నారని మళ్లీ ఎన్నికల్లో కూడా వీరినే పోటీ చేస్తామని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రకాలుగా నాశనం చేసిన జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా అందిస్తూ సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కుటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో గాజింగం సత్తిబాబు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...

**రాష్ట్రంలోని రైతులు సిరి సంపదలతో ఆర్థిక అభివృద్ధి సాధించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.... ఏలేరు జనాశయం నుండి తిమ్మరాజు చెరువు కి సాగునీటిని విడుదల చేసిన.... ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ.**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న రైతులకు సాగునీరు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. గురువారం ఏలేశ్వరం మండలం లో సి రాయవరం సమీపంలో ఉన్న ఏలేరు జలాశయం నుండి తిమ్మరాజు చెరువు ఆయకట్టు రైతులకు ఖరీఫ్ సీజన్లో సంపూర్ణంగా సాగునీటిని అందించేందుకు 25 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆ ధ్యేయంతోనే గురువారం తిమ్మరాజు చెరువు లోనికి నీటిని విడుదల చేయడం ద్వారా ఈ చెరువుపై ఆధారపడ్డ 5 వేల ఎకరాల ఆయకట్టు రైతాంగానికి ఈ చెరువు ద్వారా సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ చెరువు చివరి ఆయకట్టు రైతు వరకు ఖరీఫ్ సీజన్లో సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పూర్తిస్థాయిలో ఈ ప్రాంతంలోనూ ఏలేరు జలాశయం లోని ఆవలి ప్రాంతంలో కూడా వర్షాలు పూర్తిస్థాయిలో కురవకపోవడంతో సాగునీరు లేక ఈ ప్రాంతంలో రైతులు సకాలంలో వరి నాట్లు వేయక ఇబ్బందులు గురి అవుతున్నారని గ్రహించి కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏలేరు ప్రాజెక్టు నుండి తిమ్మరాజు చెరువు లోనికి నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఏలేరు ప్రాజెక్టులోనికి పురుషోత్తం పట్నం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని పంపింగ్ చేసి ఈ జలాశయంలో నీటిమట్టం స్థాయిని పెంచేందుకు అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. మరి కొద్ది రోజుల్లో వర్షాలు భారీ గా కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో ఈ చెరువులోకి 25 క్యూసెక్కుల స్థాయి నుండి 50 క్యూసెక్కుల స్థాయి వరకు పెంచి నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. తిమ్మరాజు చెరువు ఆయకట్టు రైతాంగం అంతా సాగునీటిని సద్వినియోగం చేసుకొని తమ వ్యవసాయాన్ని సాగు చేసుకుని మంచి ఫలితాలను పొంది ఆర్థికంగా అభివృద్ధి పొందాలని ఆకాంక్షిస్తూ తాను ఈ నీటిని విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. తిమ్మరాజు చెరువు ఆయకట్టు రైతాంగం వ్యవసాయంలో మంచి ఫలితాలను సాధించి వారి కుటుంబాలు సిరి సంపదలతో తమ పంటలను పండించుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన పార్టీలకు చెందిన నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు టిడిపి సీనియర్ నాయకులు అలమండ చలమయ్య, ఎస్ జి వి సుబ్బరాజు (బ్యాంకు రాజు ) ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్లు మూదీ నారాయణస్వామి, చందూవోలు రాజా సూతి బూరయ్య, వాగు రాజా చిక్కాల లక్ష్మణరావు పెంటకోట శ్రీధర్, యాళ్ల జగదీష్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండెల శ్రీరామమూర్తిని పరామర్శించిన జెడిఆర్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్, జిల్లా సభ్యులు.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని మురళి కొండలో నివసిస్తున్న సీనియర్ పాత్రికేయులు ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మండెల శ్రీరామమూర్తిని జెడిఆర్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి డివివిఎస్ఎన్ మూర్తి, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పెంకే శ్రీనివాస్ పరామర్శించారు. ఇటీవల వారి ప్రథమ కుమార్తె తేజస్వి హఠాన్మరణం చెందడంతో సోకసముద్రంలో ఉన్న శ్రీరామ మూర్తిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తేజస్వి తన భర్త హరిచంద్ర ప్రసాద్ తో యానం వస్తుండగా నీలపల్లి ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద అస్వస్థకు గురయ్యారు. మండుటెండలో ప్రయాణం చేయడం వల్ల దాహంతో మంచినీళ్లు అడగగా వెంటనే వారి భర్త మంచినీళ్లు తాగిస్తుండగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే హాస్పిటల్ కు తీసుకు వెళ్ళగా అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. తమ కుమార్తె విషాద ఘటన తెలిసిన వెంటనే శ్రీరామ మూర్తి తమ కుటుంబ సభ్యులతో యానం చేరుకోని తన కుమార్తెను చూసిన వెంటనే భోరున విలపించారు. సోమవారం యానం నుండి బొమ్మూరులోని మురళికొండ లోని తమ నివాసానికి తేజస్వి భౌతికకాయాన్ని తరలించారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని రోటరీ కైలాసభూమిలో తేజస్విని అంత్యక్రియలు జరిగాయి. ఈ విషాద ఘటన తెలిసిన వెంటనే తూర్పుగోదావరి జిల్లా జెడిఆర్ఎఫ్ సభ్యులు, పాత్రికేయ మిత్రులు, రాజకీయ నాయకులు శ్రీరామ్మూర్తిని ఓదార్చారు. జెడిఆర్ఎఫ్ సభ్యులు పిచ్చుక మహేష్, యాకూబ్, నరేష్ కుమార్, గోడి ప్రసాద్, రాఘవ తదితరులు ఓదార్చిన వారిలో ఉన్నారు.



## బహుజన సంక్షేమాన్ని విస్మరించిన ప్రధాన పార్టీలు

### - బీసీ కార్యకర్తల సమావేశంలో బిఎస్ పి రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రంలో బీసీ కార్డుతో అధికారంలోకి వచ్చిన టిడిపి, ప్రధాన ప్రతిపక్షం వైసీపీలు బహుజనుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బి.ఎస్.పి. కార్యాలయంలో హిందూపురం నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా శ్రీరాములుతో పాటు జిల్లా అధ్యక్షులు వల్లకుంట వడ్డే నాగరాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు బహుజనల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి సంపాదన ధ్యేయంగా పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు కేవలం ఆకర్షణీయమైన పథకాలను ఆశ చూపి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రెండు పార్టీలు కేంద్రంలో ఉన్న మతతత్వ బిజెపి పార్టీతో పొత్తు కోసం పోటీ పడి మరి పొత్తు గుర్తుంచుకొని ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ఏడాది కాలంగా చేసింది ఏమీ లేదన్నారు. ఈ విషయాలన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

## తొలి అడుగు కార్యక్రమంలో ఎంపి తో పాటు మంత్రి

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలో గురువారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి,ఎంపీ గంటి హరీష్ బాలయోగి ,ఎంఎల్సీ పేరాబత్తుల రాజశేఖరం,ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను,అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు అమలాపురం పట్టణ సీఐ పి. వీరబాబు ఆధ్వర్యంలో అమలాపురం పట్టణం లోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సమావేశం గురువారం నిర్వహించారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే పరిణామాల పై ఉత్పన్న మయ్యే సమస్యల గురించి విద్యార్థులకు పట్టణ ఎస్.ఐ టి.శ్రీనివాస్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు హెడ్ మాస్టర్ కె.జి. సత్యనారాయణ ఇతర ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

## భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్

ప్రజా భూమి ప్రతినిధి వాడపల్లి



భారత చైతన్య యోజన ప్రతి అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ గురువారం కోనసీమ జిల్లా తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం సిబ్బంది స్వాగతం పలికారు రామచంద్రయ్య యాదవ్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వాదాన్ని అందించారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను అప్రమత్తం చేయాలి రాజ్యసభ సభ్యులు బోస్.

ప్రజాభూమి,రామచంద్రపురం .



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మోసపూరిత హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, అలాగే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్సిపి శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి తెలియజేయాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు ఈమేరకు గురువారం రామచంద్రపురం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీధర్ అధ్యక్షతన బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైయస్ ఆర్ సిపి రామచంద్రాపురం పట్టణ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి నియోజకవర్గ ఇంచార్జ్ , అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్,రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్ పాల్గొన్నారు

సూర్య ప్రకాష్ , బోస్ మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలను తెలియజేసి, కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీల పట్ల ప్రజలందరినీ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమం వార్డుల స్థాయిలో కూడా విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కుడుపూడి శ్రీనివాస్ రావు ,మున్సిపాలిటీ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి ,జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి , కౌన్సిలర్స్ , సీనియర్ నాయకులు, ఆపార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## ఆర్భాటాలు వద్దు- సమాజ సేవకు పాటుపడ దాం. ఈశ్వర్ రెడ్డి హితవు.

ప్రజాభూమి,కాజులూరు.



డబ్బులుంటే ఆర్భాటాలకు పోవద్దని ఎంతో కొంత సమాజసేవకు వినియోగించాలని తన పుట్టినరోజు పురస్కరించుకుని కాజులూరు మండలం మొగలి పాలెం గ్రామానికి చెందిన నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు . ఈ మేరకు గురువారం సామాన్యంగా డబ్బు ఉన్నవాళ్లు పుట్టినరోజు వేడుకలు మనం ఎన్నోసార్లు చూసుంటాం లక్షల్లో వేళల్లో డబ్బులు కేకులకు, భోజనాలకు, పార్టీలకు, తగిలిస్తూ తమ గొప్పతనాన్ని చాటి



చెప్పుకోవడానికి ప్రయత్నం చేసే ఎంతోమందిని చూసి ఉంటాం కానీ ఈరోజు నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటాలకు పోకుండా తన వంతు సమాజ సేవకు కృషి చేయాలని తన పుట్టినరోజు వేడుకన తన కుటుంబంతో కలిసి కాకినాడ రూరల్ రాయుడుపాలెంలో ఉన్న చంద్ర సుబ్బయమ్మ రోటరీ ఆశ్రమ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమానికి విచ్చేయగా వారికి నల్లమిల్లి మాచారెడ్డి, రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఓల్డ్ ఏజ్ హెూమ్ చైర్మన్ డాక్టర్ సతీష్ స్వాగతం పలికారు. అనంతరం వైసిపి నాయకుడు కర్రీ వీర్రెడ్డి (చినబాబు) పాల్గొని నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి కి శాలువా కప్పి పుట్టినరోజు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కుటుంబ సభ్యులందరూ భోజన సౌకర్యం కల్పించారు. అనంతరం అక్కడే వృద్ధులకు ఒక్కొక్కరికి రెండు సెట్లు బెడ్ షీట్లు, టవల్స్, మరియు 15 నీల్ కమల్ స్టూల్స్ ను , వారి చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా వృద్ధాశ్రమం చైర్మన్ సతీష్ మాట్లాడుతూ చాలామంది తమ పుట్టినరోజు వేడుకలను ఇంటిలో జరుపుకొని ఆనందాన్ని పొందుతారని అయితే మన నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి వృద్ధాశ్రమల్లో నిర్వహించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని అన్నారు. అనంతరం నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బతకాలంటే డబ్బు ఎంతో ముఖ్యమని అయితే ఆ డబ్బు మనుషుల్లో ఉన్న ప్రేమను చంపేస్తుందని తల్లిదండ్రులను చూసుకోలేని పరిస్థితిలో ఇప్పటి పిల్లలు ఉన్నారని ఎక్కడో వృద్ధాశ్రమంలో వదిలేసి వెళ్లిపోయి నెలకు సంవత్సరానికి వచ్చి తమ ప్రేమను తల్లిదండ్రులకు చూపించకుండా డబ్బులు కట్టి పోవడం చూస్తున్నామని ఇప్పటికైనా ఇటువంటి వృద్ధాశ్రమాలు తగ్గాలంటే పిల్లల్లో మార్పు రావాలని అంతేకాక ప్రతి ఒక్క ధనవంతుడు తమ పుట్టినరోజు పెళ్లిరోజువేడుకలను ఇలాంటి వృద్ధుల మధ్య నిర్వహించుకుంటే వారికి ఎంతో ఆనందాన్ని కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు ఈశ్వర్ రెడ్డి, లంకా సాయిబాబు, బడి రెడ్డి వెంకన్న ,రోటేరియన్ నల్లమిల్లి మాచారెడ్డి,రోటేరియన్ బుజ్జి, కర్రీ చిన్నబాబు, కిషోర్ రెడ్డి, డాల్ఫిన్ హెూటల్ అధినేత బదిరెడ్డి వెంకన్న, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారతదేశంలో పోస్టాఫీసులు అభివృద్ధి దిశగా పనిచేస్తున్నాయి

### కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాభూమి అమలాపురం





పోస్టాఫీసులు అభివృద్ధి దిశగా పనిచేస్తున్నాయని కేంద్ర కమ్యూనికేషన్స్ గ్రామీణ అభివృద్ధి శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. రాజోలులో 2.2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పోస్టల్ భవనాన్ని గురువారం ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లా డుతూ సేవింగ్స్ బ్యాంక్, పేమెంట్స్ బ్యాంక్గా పోస్టా ఫీసులు పనిచేస్తున్నా యని,24 నుంచి 48 గంట ల్లో పార్సెల్స్ డెలివరీ చేస్తున్నట్లు తెలిపా రు.దేశ సగటులో రెండింతలు వృద్ధి దిశగా ఏపీ పోస్టాఫీసు లు పనిచేస్తున్నాయన్నారు మొబైల్ ఏటీఎం రూపంగా పోస్టల్ ఉద్యోగి పనిచే స్తున్నారన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిదారులకు రూ.1500 కోట్లు పోస్టల్ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగింద న్నారు. పాతకాలంలో పోస్టాఫీస్ అంటే కేవలం లేఖలు పంపించే స్థలం మాత్రమే అనిపించేదని కానీ ఈ రోజుల్లో సేవింగ్స్ బ్యాంక్, పేమెంట్స్ బ్యాంక్, పార్సెల్ డెలివరీ కేంద్రంగా మారిందన్నారు.ప్రతి గ్రామంలో పోస్టాఫీస్ ద్వారా అందుబాటులో లేని సేవలేమీ ఉండమన్నారు ప్రజల జీవనంలో పోస్ట్ ఆఫీసులు ఎంతో ప్రాధాన్య తను సంతరించుకున్నాయ న్నారు ప్రస్తుత కాలంలో వీటి ప్రా ముఖ్యత ఎంతో పెరిగింద న్నారు.గత ఏడాది రూ.5 వేల కోట్లతో దేశ వ్యాప్తంగా పోస్టల్ ఐటీ వ్యవస్థను పునరుద్ధరించి, ప్రతి పోస్టాఫీస్కి ఆధునిక సాంకేతికత అందజేసామ న్నారు.ఇప్పుడు లెటర్లతో పాటు, పార్సెల్స్ ట్రాకింగ్, ఎస్ఎంఎస్ అప్డేట్స్, కేవలం ఒకటి రెండు రోజుల్లోనే డెలివరీ వంటి సాంకేతిక సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇటీవల 3,000 చదరపు అడుగుల లో నిర్మించిన కొత్త పోస్టాఫీ సులు ప్రైవేట్ సర్వీస్ కేంద్రాల కంటే మెరుగ్గా ఉంటా యని, ఖర్చులు ఎక్కువ అయిన కేంద్ర ప్రభుత్వం వాటికీ మద్దతు ఇస్తున్నదన్నారు. స్థానిక ఎంపీ హరీష్ మాదుర్ సూచించిన ప్రతి సమస్యను పరిశీలిస్తున్నామన్నారు. కేంద్ర రాజ ధానిలో ఉన్నప్పటికీ ప్రత్యేకంగా హరీష్ మాధుర్ వారి ఆహ్వా నానికి ప్రాముఖ్యతను ఇచ్చి స్థానికంగా వచ్చి ప్రారం భోత్సవంలో పాల్గొనడం జరిగిందన్నారు ఈకార్యక్రమం లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలాంజనే యస్వామి ఎంపి గంటి హరీష్ మాధుర్ స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాదఅమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు,బొమ్మి ఇశ్రాయేల్ కుడిపూడి సూర్య నారాయణ జాయింట్ కలెక్టర్ టి నిశాంతి పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు .

## కుయ్యేరు మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడం సమర్పణ

**అమ్మవారికి సారిచ్చేందుకు పోటెత్తిన ఆడపడుచులు.**
**12 వందలకేజీల వరకూ వివిధరకాల స్వీట్లు.**

ప్రజాభూమి,కాజులూరు.





కుయ్యేరు గ్రామ ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడమాసం పురస్కరించుకుని గ్రామంలో అమ్మవారికి ఆడపడుచులు సారె ఇచ్చేందుకు పోటీపడ్డారు.ఈమేరకు గురువారం కాజు లూరు మండలం కుయ్యేరు గ్రామంలో ఈ కార్యక్రమం వందలాది మంది భక్తుల నడుమ అత్యంత వేడుకగా కార్యక్రమం కొనసాగింది . గ్రామంలో పెద్దలు, పిల్లలు, మహిళలు కావిళ్ళతో చలిమిడి,పలురకాల పిండి వంటలతో పాటు , వివిధరకాల స్వీట్లు అమ్మవారికి సాంప్రదాయ దుస్తులతో భక్తిశ్రద్ధలతో మహిళా మూర్తులు సమర్పించారు. కుయ్యేరు గ్రామంలో ఏర్పాటు చేసుకున్న ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి తల్లితో పాటు ఇరువైపులు గల, తాళ్లమ్మ, గొడ్లమ్మ తల్లుల నిలయమైన ఆలయంలో ఆషాఢ మాసం సారె సమర్పించే కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.తొలుత గ్రామంలో అంగర గుడి వద్ద గల పెద్దవీధి రామా లయం సెంటర్ నుండి భారీఎత్తున ఆడపడుచులు వివిధ రకాలైన సారె తీసుకుని శోభాయాత్రగా బయలుదేరి గ్రామం అంతా తిరిగి చివరగా యానం– ద్రాక్షారామం ప్రధాన రహదారికి చేరుకుని సమీపంలో గల మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం వద్దకు చేరుకున్నారు.అనంతరం అమ్మవారికి పసుపు నీళ్ల అభిషేకం, పసుపు కుంకుమ పూజ లో నిర్వహించే పలు రకాల పుష్పాలుతో అమ్మవారిని పూజించారు. అలాగే ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం ఎక్కడో చేరుకున్న వందలాది మహిళా మూర్తులు లలితా సహస్ర ప్రారాయణం తోపాటు , అమ్మవార్లకు ప్రీతి పాత్రమైన , వివిధ రకాల భక్తి గీతాలతో ఆలయం మార్మోగింది.దీంతో గ్రామానికి చెందిన పలువురు ఆడ పడుచులు వివిధ గ్రామాల నుండి బుధవారం సాయం త్రానికి గ్రామం చేరుకుని గురువారం అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో తొలిసారిగా చేసినా అనూహ్యం గా భక్తులందరూ తరలిరావడం అందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారి సమర్పించడం ఆనందదాయకంగా ఉందని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే వెయ్యి నుండి 1200 కేజీల వరకు వివిధ రకాల స్వీట్లు తో పాటు 500 కేజీలు సలివిడి వడపప్పు భారీ ఎత్తున రావడంతో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం వరకు గ్రామంలో మహిళ మూర్తులు ఆటోల ద్వారా ఇంటింటికి అమ్మవారి సారెను పంపిణీ చేశారు. అలాగే ఇక్కడికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ ,పానకం ,పులిహార ,వంటి పలురకాల ప్రసాదాలను వితరణ చేశారు. ఇదిఇలాఉండగా అమ్మవారికి పుట్టింటి,అత్తింటి వారు, వేరువేరుగా ఆషాడం సారి సమర్పించడం జరిగింది. అలాగే గ్రామంలో పలు కుటుంబాలు అమ్మవారికి ఈ సారెను స్వచ్ఛందంగా తీసుకువచ్చి సమర్పించుకు న్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి గ్రామస్థులు తోపాటు, వారి బంధువులు సైతం వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు..

## క్లీన్ సిటీగా రాజమహేంద్రవరం నగరం: నేషనల్ స్థాయిలో 19 వ స్థానం.. ఏపీలో రెండో స్థానం

**ఢిల్లీలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**
**పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం నగరం పరిశుభ్రతలో మరోసారి సత్తా చాటింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2024–25 అవార్డులలో 3–10 లక్షల్లోపు జనాభా కేటగిరీలో రాజ మహేంద్రవరం నగరపాలక సంస్థ దేశంలోనే 19వ స్థానంలో నిలవగా.. రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో గురువారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ వేడుకలలో కేంద్ర హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతులమీదుగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఈ అవార్డును అందుకున్నారు.

రాజమహేంద్రవరం నగర అభివృద్ధిలో ఈ పురస్కారం ఓ కీలక మైలురాయి అని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఆర్ ఎమ్ సి కమిషనర్ (పూర్తి అదనపు బాధ్యత) పి.ప్రశాంతి పేర్కొన్నారు. పరిశుభ్రత కోసం తీసుకున్న వినూత్న చర్యలు, స్మార్ట్ టెక్నాలజీ వినియోగం, డోర్ టూ డోర్ చెత్త సేకరణ, రీసైక్లింగ్ విధానం, పారిశుద్ధ్య సిబ్బంది కృషితో పాటు పౌరుల భాగస్వామ్యంతో ఇదంతా సాధ్య పడిందన్నారు. రాజమహేంద్రవరం నగరంలో 1,12,780 గృహాలు ఉండగా.. రోజుకి 160 టన్నుల చెత్త బయటకు వస్తుందని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఇందులో తడి చెత్తను సేంద్రీయ ఎరువుల తయారీకి ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే నగరంలో దాదాపు 1,400 మందికి పైగా పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వర్తిస్తుండగా.. 182 వాహనాల ద్వారా డోర్ టూ డోర్ చెత్త సేకరణ పకడ్బందీగా జరుగుతున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో అందరి సహకారంతో నగరపాలక సంస్థ మరింత మెరుగైన ర్యాంకును సాధిస్తుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో 54 వ ర్యాంకు సాధించిన నగరం మరింత మెరుగైన స్థాయిలో నిలవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన ర్యాంకింగ్ సాధించడంలో ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్. యూ.డి.సి. ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్, సీడీఎంఏ కమిషనర్ సంపత్ కుమార్, అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ వినూత్న, సీఓసీ ఇంఛార్జి రవితేజ పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ స్థలం కేటాయించడంపై హర్షం .

**కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాకచర్ల గుప్తా.**

ప్రజాభూమి,రామచంద్రపురం.



కూటమి ప్రభుత్వానికి అమరావతిలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ స్థలం కేటాయించడంపై కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాకచర్ల గుప్తా హర్ష వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారంమండపేట ఒకటవ వార్డులో కాలువ వంతెన వద్ద పొట్టి శ్రీరాములు ,మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు.కోనసీమ ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘ ఆర్యవైశ్యులు ఈసందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ,పూలదండలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు

కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్టుకు అమరావతిలో స్థలం కేటాయిస్తూ సీఆర్డీఏ సీఎం చంద్రబాబు హామీ మేరకు శాకమూరు పార్కులో 6.8 ఎకరాలు కేటాయించారు .మంత్రి నారాయణ చేతుల మీదుగా భూమి కేటాయింపు పత్రాలను అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు దూండీ రాకేశ్ స్వీకరించారు. 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటు స్మృతి వనంను ట్రస్టు ఏర్పాటు చేయనుంది. ఈ స్థలంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ,ఆయన స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ స్మృతి వనం ఏర్పాటు చేయడంపై ఆంధ్ర రాష్ట్ర వైశ్యులందరూ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆత్మకు శాంతి చేకూరుతుందని వైశ్యులంతా ఆశిస్తున్నారు.

మార్చి 2026లోగా స్మృతి వనం ఏర్పాటు చేయాలని మంత్రి నారాయణ ట్రస్టుకు సూచించారు. కూటమి ప్రభుత్వ సారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాకచర్ల వీర వెంకట సత్యనారాయణ గుప్తా వైస్ ప్రెసిడెంట్ కంచర్ల వీర వెంకట ప్రసాద్ పి ఆర్ ఓ నాలం కిట్టు వాసవి సేవా చైర్మన్ కేశవరపు శ్రీనివాసరావుసోషల్ మీడియా చైర్మెన్ మద్దుల సుబ్బారావు మండపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాళ్లకూరి శ్రీనివాస్ , గాది శ్యామల రావు, పట్నాల సురేష్ , బోనగిరి బాబ్జి,బలభద్రపు రాజు,కంచర్ల రాజు , వాకచర్ల వీరభద్రరావు ,వెత్సా సుబ్బారావు, గ్రంధి శ్రీనివాస్ ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శీతల గంగమ్మ తల్లి జాతర

### శ్రీ సీతల గంగమను దర్శించుకున్న పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి,

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామంలో పార్వతీపురం లో వెలసిన శ్రీ శీతల గంగమ్మ తల్లి జాతర ఉత్సవం ఘనంగా నిర్వహించారు వన్ మాధవరం గ్రామస్తుల ఆహ్వానం మేరకు గురువారం హాజరై పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ శీతల గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అంద జేసి చమర్తిని ఘనంగా సన్మానించడం జరిగినది. చమర్తి మాట్లాడుతూ పార్వతీపురం గ్రామస్థులకు ప్రజలకు ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల టిడిపి అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## జనసేన ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బెడ్ పంపిణీ చేసిన వీర మహిళ శీలంశెట్టి విజయలక్ష్మి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఎన్డీఏ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా పోరుమామిళ్లలో ప్రభుత్వ వైద్యశాల నందు జనసేన వీర మహిళ శీలంశెట్టి విజయలక్ష్మి దేవి ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్, పండ్లు పంచి పెట్టడం జరిగింది..వీర మహిళా విజయలక్ష్మి దేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు వైద్యం ఎలా అందుతుందని హాస్పిటల్లో డాక్టర్లు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువయ్యేలా జనసేన కార్యకర్తలు అందరూ దగ్గరుండి చూసుకోవాలి అన్నారు.

అంతేకాకుండా వచ్చే రోజుల్లో జనసేన పార్టీని ఒక బలీయమైన శక్తిగా ఆంధ్రప్రదేశ్లో తయారు చేసుకోవాలని. బడుగు బలహీన వర్గాల కోసం తన వ్యక్తిగత జీవితాన్ని ఆదాయాన్ని పక్కనపెట్టి ప్రజల కోసం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రతి క్షణం ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం తపిస్తున్న కొణిదల పవన్ కళ్యాణ్ కి మనందరం కలసి కట్టుగా పనిచేస్తూ మన నాయకునికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆమె తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, ప్రోగ్రాం కమిటీ మెంబర్ కోటపాటి వెంకటేష్, జనసేన జనసేన సీనియర్ నాయకులు నగిరి రమణయ్య, జనసేన కార్యకర్త తమ్మిశెట్టి రమణయ్య, బొల్లు వెంకటసుబ్బయ్య, పాత కడప సిద్దయ్య, మైనార్టీ నాయకులు ఇమ్రాన్, లకిడి వంశీ, ప్రభుత్వ వైద్యురాలు లకిడి నాగలక్ష్మి, ఫిజియోథెరపీ డాక్టర్ మరియు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడరాదు

ప్రజాభూమి, పులివెందుల



దుకాణాలు, హెూటళ్లలో ప్లాస్టిక్ కవర్లు వాడటం, విక్రయించడం చేయరాదని సచివాలయాల శాని టరీ సెక్రటరీలు అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు పట్టణంలోని పలు షాపులు హెూటల్ లను తనిఖీ చేసి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను,ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల పురపాలక సంఘం నందు ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను వాడటం నిషేధించడమైనదని కావున కిరాణా షాపులు యందు హెూటల్స్ లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడరాదన్నారు.ప్రజలు కూడా జూట్ బ్యాగులను, గుడ్డ సంచులను వాడి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

## జయరామి రెడ్డిని పరామర్శించిన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, వేంపల్లె



కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి ఇటీవల అస్వస్థతకు గురై కడపలో బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి గురువారం హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు. జయరామి రెడ్డి ని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడి జయరామి రెడ్డి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని జయరామిరెడ్డి కి సూచించారు. జయరామి రెడ్డి ని పరామర్శించిన వారిలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, పులివెందుల సర్పంచ్ ల సంఘం అసోసియేషన్ తాలుకా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కంతూరి వెంకటేష్, నంభూరి సుదర్శన్, ఆదిత్యా రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, మరియు పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు ఉన్నారు.

## కార్మికుల కుటుంబంలో ఒకరి ఉద్యోగం ఇవ్వాలి

### -రెండో రోజు సమ్మెలో యూనియన్ కార్యదర్శి జగదీష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కార్మికులకు న్యాయం చేయాల్సిన అధికారులు, పాలకులు వారిని బయపెట్టాలని చూస్తే బయపడే ప్రశక్తి లేదని ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిన్ ఫెడరేషన్ కార్యదర్శి జగదీష్ పేర్కొన్నారు. సమ్మెలో ఉన్న కార్మికుల్లో కొంత మందిని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లి కార్జునలు చైర్మన్ చాంబర్ కు పిలిపించి వారిని భయభ్రాంతులకు గురి చేయడం పై జగదీష్ మండిపడ్డారు. పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె గురువారం రెండో రోజులకు చేరింది. సమ్మెలో భాగంగా యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు పట్టణంలోని ఇందిరా పార్కు నుండి పుర వీధుల గుండా రహమత్ పురం సర్కిల్ వరకు ర్యా లీ నిర్వహించారు. సర్కిల్ లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపుతూ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినదాలు చేశారు. అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ, హిందూపురం మున్సిపాలిటీలో గత 35 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు చేస్తూ పట్టణ సుందరీకరణకు సేవ లందిస్తున్నారని తెలిపారు. వెంటనే కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు, ఏకరూప దుస్తులు, చెప్పులు, కొబ్బరినూనె వెంటనే ఇవ్వాలన్నారు. వీటితో పాటు హిందూపురం పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న 17 మంది కార్మికులను 60 సంవత్సరాలు దాటాయని తొలగించారని, అయితే వారికి న్యాయంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. విధులు నిర్వహిస్తూ మృతి చెందిన తొమ్మిది మంది కార్మికుల కుటుంబాలను ఆదుకోక పోగా కనీసం మృతి చెందిన కార్మికుల మట్టి ఖర్చులకు సైతం ప్రభుత్వం సహాయాన్ని అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిన్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, నాయకులు గుర్నాథ్, రామచంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, చంద్రశేఖర్, కుమార్, బాలాజీ, చంద్ర, మూర్తి, కవితమ్మ, గంగ రత్నమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి

### - ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాభూమి, వేంపల్లె



పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. గురువారం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తమ ప్రాంతంలోని వివిధ సమస్యల పట్ల ప్రజలను అడిగి ఆరాతీసారు. ఏపి సిఎం చంద్రబాబుతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుకు రెండు కళ్లు లాంటివని, ఎన్నికల ముందు చెప్పిన హామీలతో పాటు ఇతరత్రా హామీలు నెరవేరుస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం ద్వారా ప్రతి కుటుంబంలో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఏడాది కూటమి పాలనలో ప్రజలకు సుపరిపాలన అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామముని రెడ్టి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, నాయకులు గోగుల మల్లికార్జున, వేమాకుమార్, మహమ్మద్, దక్కారమేష్, మడక శ్రీను, మారుతి, యాసిన్, రాహుల్, గంగాధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జనసేన పార్టీ నాయకుడు దాసరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 25వ జిల్లా మహాసభల బద్వేల్ లో విజయవంతం కోసం విరాళాలు సేకరణ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



సిపిఐ కడప జిల్లా 25వ మహాసభలకు బద్వేల్ పట్టణంలో ఈనెల 22, 23, 24లో భారీ బహిరంగ సభ, జరుగుతున్నది అని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, మండలంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని ప్రతి షాపు యజమానుల వద్దకు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం జరిగినది మండల పట్టణ ప్రజలు సిపిఐ ఎర్రజెండా బిడ్డలను ఆదరించి పట్టణంలో 8256 రూపాయలు మండల సమితికి ఆదరించిన ప్రతి ఒక్క మండల ప్రజలందరికీ విప్లవ ధన్యవాదాలు కృతజ్ఞతలు సిపిఐ మండల సమితి తెలియజేయడం జరిగినది అలాగే బద్వేల్ పట్టణంలో జరుగు కోలాటం, రకరకాల వేషధారణలో, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, అభిమానులు, కళాకారులు, కార్మికులు, అభిమానులు అధిక సంఖ్యలో జిల్లా ప్రజలు, పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలందరూ హాజరు కాబోతున్నారు ఈ మహాసభల విజయవంతానికి ఆదరించిన మండల పట్టణ ప్రజలందరికీ విప్లవ ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, కలసపాడు మండల కార్యదర్శి గుడిమే సునీల్, సనమాల చెన్నయ్య వీరయ్య , శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, విశ్వాసమ్మ, బాలమ్మ, షాహిదా, శ్రీనివాసులు, విష్ణు, రామ సుబ్బయ్య, వెంగయ్య, మండల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 39 మందికి సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వివిధ రకాల వైద్య చికిత్సల నిమిత్తం ఆర్థిక సాయం కొరకు దాదాపు39 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 27,45,081 సాయం చెక్కులను లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆయన నివాస ప్రాంగ ణంలో అందజేశారు. ఈ సందర్భంగాపులివెందుల పట్టణం, అంకాలమ్మపేటకు చెందిన కల్లూరు లక్ష్మీదేవి కి 75,000 రూ, రాజీవ్ కాలనీ కు చెందిన దిగవింటి ఉజ్వలకు 20,464 రూ, గుంత బజార్ వీధికి చెందిన షేక్ నన్నే సాహెబ్ కు 20,524 రూ, ఉలిమెలకు చెందిన బేగం కు69,258 , ఎస్.బి.ఐ కాలనీకు చెందిన తుపాకుల హసీనాకు 43,400, పఠాన్ మొహమ్మద్ కుమారుడికి 25,000/, మిస్సమ్మ బంగ్లా కు చెందిన కమ్మర సాయి ప్రీతికి 20,000 , చిన్న రంగాపురం కు చెందిన మొలకల లింగారెడ్డి కి84,265 రూ,శ్రీరామ టెంపుల్ వీధికి చెందిన సి శ్రీనివాసులక 27,493 రూ, సింహాద్రి పురం మండలం, లోమడ గ్రామానికి చెందిన భూమి రెడ్డి చిన్న ఓబుల్ రెడ్డి కి 1,62,000 , సోగులపల్లి పద్మావతమ్మ కి 40,000 రూ,లోమడ విజయ నిర్మలకు 25,541 రూ, బలపనూరు గ్రామానికి చెందిన మాచిరెడ్డి ప్రభావతికు 1,62,000 రూ సింహాద్రిపురం గ్రామానికి చెందిన వివి రమణారెడ్డి కు 15,413 రూ,తొండూరు మండలం, మదూరు గ్రామానికి చెందిన వల్లెపు నగేష్ కు 30,786 రూపాయలు, మల్లెల గ్రామానికి చెందిన చింతకుంట వెంకటసుబ్బారెడ్డి కి 84,565రూ, గాజుల గంగాదేవి కి 73,300 రూ, సంత కొవ్వూరు గ్రామానికి చెందిన ముత్తుకూరు మల్లేశ్వరి కి 40,000 రూ,నల్లచెరువు పల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి వెంకట శివ ప్రసాద్ రెడ్డి కి 40,112/-, వేముల గ్రామానికి చెందిన దేరంగుల గౌరీ కి 25,000 రూ, మహాదేవపల్లి గ్రామానికి చెందిన బాబు రెడ్డి కి25,800 రూ, చిలేకంపల్లి గ్రామానికి చెందిన దేరంగుల రామయ్యకు 22,400 రూ, లింగాల మండలం, ఇప్పట్ల గ్రామానికి చెందిన కుమిత్ బాలేశ్వర కు 30,028 రూపాయలు, కేతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి 53,734 రూ,వేంపల్లి మండలం, వేంపల్లి గ్రామానికి చెందిన సగల పార్వతీకు .70,000 రూ,శెట్టిపల్లి గ్రామానికి చెందిన బుక్కే అఖిల కు 2,17,120 రూ,పొలిమేర ఆదినారాయణ రెడ్డి కు 1,00,000 రూ,పూస శివ శంకర్ కు 25,866/రూ,కులాయప్ప కు 40,926 రూ,కుమ్మర వెంకటరమణకు 19,883 రూ,నూక బోయిన గంగాదేవి 2,40,000 రూ,వంగలి వెంకట లక్ష్మమ్మకు 1,03,877 రూ,కోకటం బాబుల్ రెడ్డి కుమార్తెకు 65,000 రూ,రాజగోపాల్ రెడ్డి కు . 43,953 రూ,మొత్తం 27, 45, 081 చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న వారంతా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సతీష్ రెడ్డి వంశం జమీందార్ల వంశం

### చంద్రబాబు నాయుడు, లోకేష్ లది సతీష్ రెడ్డి కన్నా గొప్పస్థాయి కాదు

### హేమాద్రి రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి జమిందార్ల వంశమని, చంద్రబాబు నాయుడు లోకేష్ ది సతీష్ రెడ్డి కన్నా గొప్పస్థాయి కాదని వైకాపా నాయకుడు హేమాద్రి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడు తూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పదేపదే సతీష్ రెడ్డి నీ స్థాయి ఎంత అనడం విడ్డూరంగా ఉందన్నారు. సతీష్ రెడ్డి వంశం జమిందార్ల వంశం అన్నారు. సతీష్ రెడ్డి వంశీయులు కలెక్టర్ గా కూడా పనిచేసే ఎన్నో దానధర్మాలు చేశారన్నారు. తరత రాల నుండి సతీష్ రెడ్డి వంశం జమిందార్ల వంశమ ని, చంద్రబాబు నాయుడు లోకేష్ లది రెండెకరాల స్థాయి అన్నారు. అదృష్టం వరించడంతో వారి ముఖ్యమంత్రి అవ్వడంతో కలిసి వచ్చిందన్నారు. రాంగోపాల్ రెడ్డి నీవు చంద్రబాబు నాయుడు దగ్గర లోకేష్ దగ్గర మెప్పు పొందేందుకు సతీష్ రెడ్డిని పదేపదే విమర్శించడం జరుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి దగ్గర మెప్పు పొందడానికి సతీష్ రెడ్డి ఇవన్నీ చేయాల్సిన అవసరం లేదని , ఆయన ఎవరితో లాలూచీ పడలేదు అన్నారు. 1995 నుండి 2020 వరకు తెలుగుదేశం పార్టీకి రాజీనా మా చేశారన్నారు. అంతవరకు తెలుగుదేశం పార్టీ లో నీతి నిజాయితీగా, నిబద్ధతతో పనిచేశారన్నా రు. మా నాయకుడు సతీష్ కుమార్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడు నుండి తెలుగుదేశం పార్టీ వాళ్ళతో కోవర్టు ఆపరేషన్ చేయాల్సిన అవసరం మాకు లేదన్నారు. కోవర్టు ఆపరేషన్ ఎవరంటే రామగోపాల్ రెడ్డి అన్నారు. రెండు నెలల కిందట టిడిపి కార్యాలయంలో జరిగిన మీటింగ్లో నాయకులు కార్యకర్తలు నీపైన ఇన్చార్జి మంత్రి సవిత రెడ్డితో కంప్లైంట్ చేసినది వాస్తవం కాదా అన్నారు. అల్ రెడ్డి పల్లి బ్రిడ్జి ప్రధానమంత్రి యోజన పథకం కింద వచ్చినది అన్నారు. ఆ పనిని ఎవరు చేయకోకుంటే ఎంత నష్టం వచ్చినా సరే కచ్చితంగా చేయాలని సతీష్ రెడ్డి ముందుకు రావడం పనిచేయడం జరిగిందన్నా రు. మరి పాఠశాల విషయానికొస్తే అలాంటి సంస్థ వేంపల్లి కొస్తే ఎంతో మేలు జరుగుతుందని పట్టు బట్టి తీసుకురావడం జరిగిందన్నారు. ఏదైనా సతీష్ రెడ్డి పై ఆరోపణ చేయాలనుకుంటే చర్చకు నేను వచ్చేదానికి సిద్ధంగా ఉన్నానన్నారు. నువ్వు ఏమైనా సతీష్ రెడ్డి పై నిరూపించాలనుకుంటే నిరూ పించు నీ మీద నేను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నా అన్నారు. అధికారం అనేది శాశ్వతం కాదని ఒక వ్యక్తిని మాట్లాడేటప్పుడు చూసి మాట్లాడాల న్నారు. సతీష్ రెడ్డి నిజాయితీ జగన్మోహన్ రెడ్డికి తెలుసు కాబట్టే ఆయనకు పార్టీలో ఎక్కువ ప్రాధా న్యత ఇస్తున్నారు అన్నారు.ఏదైనా మాట్లాడాలను కుంటే వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన రాంగోపాల్ రెడ్డికి హితవు పలికారు.

## కార్మికులకు అండగా ఉంటాం... సమ్మె విరమించండి

### మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపాలిటీలోని ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగం కార్మికుల ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని, సమ్మె విరమించి విధుల్లోకి చేరాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కోరారు. గురువారం తన ఛాంబర్ లో కార్మికులతో సమస్యలపై చర్చించారు. గత కొన్ని రోజులగా మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున లు బాధిత కార్మికులతో మాట్లాడారు. పదవీ విరమణ పొందినవారు, విధుల్లో ఉండి చనిపోయినా వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో ఇప్పటికీ 17 కార్మికులు విధులకు తీసుకొనేందుకు సాంకేతిక సమస్యలు అధిగమించి కార్యరూపం తీసుకోవచ్చాని, మరో మూడు, నాలుగు రోజుల్లో నియామక ఉత్తర్వులు అందజేస్తామని, మిగిలిన సమస్యలు కలెక్టర్, ఇన్చార్జి మంత్రి సంతకాలు కాగానే మరో రెండు వారాల్లో మిగతా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ పరంగా విధానాల విషయంలో ఆలస్యం అవుతోందన్నారు. ప్రస్తుతం కార్యరూపం దాల్చిన సందర్భంలో మిగతా కార్మికులు విధులకు వెళ్లకుండా ప్రజలకు అత్యవసరమైన సేవలు అందించలేకపోతామన్నారు. రెండు, మూడు రోజుల్లో సమస్యల పరిష్కారం అవుతాయన, అందరూ విధుల్లోకి వెళ్లాలని సూచించారు.

## వినాయక నిమజ్జన ఘాట్ పరిశీలన

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



రానున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిమజ్జన ఘాట్ ను గురువారం స్థానిక ఎమ్మెల్యే సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు తహశీల్దారు రమాదేవితో కలిసి సందర్శించారు. వినాయక ఉత్సవ నిమజ్జనం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు పట్టణంలోని బండారు నగర్, మార్కెట్ యార్డ్ ప్రాంతంలో ఉన్న వినాయక ఘాట్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో టిడిపి పట్టణ కన్వీనర్ ముక్కన్న గారి గుణ శేఖర్, మండల కన్వీనర్ బండారు రామన్న చౌదరి,ప్రధాన కార్యదర్శి షేక్ ఫజులు, యుగంధర్ చౌదరి, చిప్పగిరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

## వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్,

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో పెండింగ్ లోనున్న షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటేనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కోరారు. అనేక సంవంత్సరాలుగా ఈ షాదీ ఖానా పెండింగ్ లోనుందని ఆయన తెలిపారు. 2024 లో అన్నా రాంబాబు తన సొంత నిధులతో ఈ షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు ప్రయత్నించారని, కానీ సగం పూర్తయ్యేసరికి ఎన్నికల కోడ్ రావడంతో నాడు ఆ నిర్మాణం ఆగిపోయిందన్నారు. ఇపుడు కొత్త ప్రభుత్వం వచ్చినా షాదీ ఖానా నిర్మాణం మాత్రం ముందుకు కదలడం లేదన్నారు. మార్కాపురం పట్టణంలో మైనార్టీలు అధికంగా ఉన్నారని, షాదీ ఖానా నిర్మాణం పూర్తయితే వారికి ఇది ఎంతో కలిసివస్తుందని సయ్యద్ గౌస్ మోహీయుద్దీన్ తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కూటమి సర్కార్ స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఈ షాదీ ఖానా నిర్మాణంను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోయిన బ్యాగును అందజేసిన పోలీసులు

## కౌన్సిలర్ షేక్ కరీముల్లాను అభినందించిన పట్టణ ఎస్ఐ సైదుబాబు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మున్సిపాలిటీ కౌన్సిలర్ షేక్ కరిముల్లా.కంభం రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి దగ్గర గల హోటల్ లో ఒక బ్యాగ్ దొరకగా దానిని కరిముల్లా మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్ నందు. అప్పగించడమైనది.బాగ్ ని పట్టణ ఎస్ఐ సైదు బాబుపరిశీలించి వాటిని మార్కాపురం టౌన్ లో కరెంట్ ఆఫీస్ వెనుక వైపు నివాసం నివాసం ఉంటున్న షేక్ మహమ్మద్ రఫీ రిటైర్డ్ –ఆర్మీ అనునతనివి గా గుర్తించి తన యొక్క ఆర్మీ గుర్తింపు కార్డునుమరియు ఇతర వివరాలు గల రికార్డులు ఫైల్ లు గల బ్యాగ్ ను అతని భార్యకు అందజేశారు

# ఇమ్మడిని సన్మానించిన నూతన మార్కెట్ యార్డు కమిటీ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు జనసేన పార్టీ తరుపున మార్కాపురం మార్కెట్ యార్డు డైరెక్టర్స్ గా పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం , పూజా లక్ష్మీ , ప్రసాద్ చేతుల శ్రీనివాసులు , ఐనగంటి శైలజా నియామకమైన సందర్భంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

# బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పి.వి ని సన్మానించిన ఏఎంసీ చైర్మన్ మాలపాటి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాలపాటి వెంకటరెడ్డి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీవీ కృష్ణారావును ధన్యవాదాలు తెలుపుతూ శాలువా పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మాలపాటి వెంకటరెడ్డిని పివి కృష్ణారావు సన్మానించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్గా మాలపాటి వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టడం ఎంతో ఆనందదాయకమని, రైతుబిడ్డగా ఆయనకు రైతుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్న వ్యక్తికి ఈ బాధ్యతను అందించడం శుభసూచికమని అన్నారు. మీ బాధ్యతను మీరు నిర్విఘ్నరామంగా కొనసాగించి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శాతరాజు పల్లి ప్రవీణ్ కుమార్, జనసేన నాయకులతో పాటు పలువురు ప్రముఖ నాయకులు ఉన్నారు.

# రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలు చేయకండి

## ఎమ్మార్వో మధుసూదన్ రావు

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం తాహసిల్దార్ మధుసూదన్ రావు మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నియమాల మేరకు నడుచుకోవాలని పేర్కొన్నారు.తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో నూతన ఎమ్మార్వో మధుసూదన్ రావు మండలంలోని రేషన్ డీలర్లు తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రేషన్ షాపు ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి రేషన్ సరుకులను పంపిణీ చేయాలన్నారు. అలాగే ప్రతి నెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఐదు రోజుల పాటు మీయొక్క పరిధిలోని 65 సంవత్సరాల దాటిన వారికి, బెడ్ పైన ఉన్నవారికి, వికలాంగులకు రేషన్ సరుకులను ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలు చేస్తే ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు చూసుకుంటామని వారిని హెచ్చరించారు. అనంతరం రేషన్ డీలర్ల అధ్యక్షురాలు రజిని, ఉపాధ్యక్షుడు నాగమణి ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు ఎమ్మార్వోకు ఘనంగా సన్మానించారు.

# అట్టహాసంగా స్కూల్ లైఫ్ సినిమా ఫ్రీ రిలీజ్ వేడుక

## ఎమ్ ఎన్ రెడ్డి.సినీ నటుడు.మాజీ డి ఆర్ డి యు సి సి మెంబర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.ప్రొడ్యూసర్,డైరెక్టర్,హీరో గా పులివెందుల మహేష్,హీరోయిన్ సావిత్రి నటించిన స్కూల్ లైఫ్ సినిమా ఫ్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమం పులివెందుల పట్టణం లోని ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం న ఘనంగా జరిగింది..మిత్రుడు హీరో పులివెందుల మహేష్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా సినీ నటుడు,మాజీ డి ఆర్ డి యు సి సి మెంబర్ ఎమ్ ఎన్ రెడ్డి హాజరయ్యారు..ఈ సందర్భంగా ఎమ్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ కాలం లో పులివెందుల మహేష్ హీరో గా ఎదిగారని తెలిపారు..భవిష్యత్తులో మరిన్ని సినిమాలు చేసి,తాను పుట్టిన పులివెందుల గడ్డకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు..అనంతరం ఎమ్ ఎన్ రెడ్డి హీరో పులివెందుల మహేష్ ను దుశ్యాలువలతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమం లో ఎమ్ ఎన్ రెడ్డి,రాజేష్,దుర్గ,పాణ్యం గురు,శేఖర్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన బీజేవైఎం రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ జీవి రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తాడేపల్లి లోనిమంత్రి నారా లోకేష్ స్వగృహం నందు బీజేవైఎం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, విజయవాడ జిల్లా ఇన్చార్జ్ గుంటక వెంకటేశ్వర రెడ్డి ఎన్డీఏ కూటమి మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలసి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా జీవి రెడ్డి మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో అనేక సమస్యలపై మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అదేవిధంగా బిజెపి నాయకులకు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రాధాన్యత ఇవ్వకపోగా ప్రభుత్వ కార్యక్రమాలకు దూరం పెడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై బురదజల్లే యత్నంగా ఇంట్లో వాడే పెట్టే కంట్లో పుల్ల అనే సామెతగా కొంతమంది నాయకులు నియోజకవర్గంలో వ్యవహరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అంటే అన్ని పార్టీలను కలుపుకొని పోతూ ఐక్యతగా ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యం. కానీ కొంతమంది నాయకులు అలా చేయకుండా వారి ధోరణిలో వాళ్లు వెళ్లడం వలన కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని లోకేష్ కి తెలియజేశారు. క్రింది స్థాయి కొంతమంది నాయకుల ఒంటెద్దు పోకడ వలన ఇలాంటి సమస్యల తలెత్తుతున్నాయని వాటిని నివారించకుంటే కూటమి ప్రభుత్వం (మనం) ఇబ్బంది పడతామని ఒకసారీ వీటిమీద దృష్టి సారించాలని మంత్రి కి వివరించారు. అలానే మార్కాపురం జిల్లా వీలైనంత త్వరగా ప్రకటించి, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లా ప్రజలకు తాగు మరియు సాగునీటిని అందించాలని కోరారు, అలానే నియోజకవర్గ మరియు పశ్చిమ ప్రకాశం సమస్యలపై మంత్రి నారా లోకేష్ తో చర్చించడం జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సైదాలి

ప్రజాభూమి మార్కాపురం



కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయాలని, త్వరలోనే మండల పట్టణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని నేడు మార్కాపూర్ పట్నంలో జరిగిన పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్సైదాఅన్నారు.ఈనెలాఖరులోపు మండల పట్టణ కమిటీల కార్యవర్గాలను పూర్తి చేయాలని, పార్టీలోనికి యువ రక్తాన్ని తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. త్వరలోనే మార్కాపూర్ పట్నంలో గత కొంతకాలంగా ఉన్న ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సౌకర్యం, చెరువుగట్టు పై రోడ్డు వెడల్పు, నిలిచిపోయిన షాదీ ఖానా సత్వర నిర్మాణం పూర్తి, తదితర సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందని ఈ స వ మా వే శ ం లో తీర్మానించడ ైమైనది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను,జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ షంషీర్, ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, మైనార్టీ నాయకులు షేక్ ముజీబ్, కొండయ్య, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యున్నత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా స్విమ్స్..! టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు..

## స్విమ్స్ అభివృద్ధికి మల్టీ నేషనల్ కంపెనీలు ముందుకు రావాలి..

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

ప్రజాభూమి ,చంద్రగిరి:(తిరుపతి):





పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు స్విమ్స్ ను స్వర్గీయ ఎన్ టి రామారావు ప్రారంభించారని, స్విమ్స్ దేశంలో అత్యుత్తమ వైద్య సేవా సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు చెప్పారు. ఇందుకోసం టీటీడీ అవసరమైన సదుపాయాలు కల్పిస్తుందని, ఏడాదికి రూ.140 కోట్లు అందిస్తూ, ఆసుపత్రి అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని చెప్పారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ సిమ్స్ కు 22 కోట్లు విలువ చేసి ఆధ్యాత్మిక వైద్య పరికరాలను విరాళంగా అందజేసింది. అత్యాధునిక ఎం.ఆర్.ఐ, సిటీ స్కానర్ లను టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ తదితరులు ప్రారంభించారు. అనంతరం టీటీడీ చైర్మన్ మీడియాతో మాట్లాడారు. పేదలకు మంచి వైద్యం అందించాలన్న సంకల్పంతో 1993 వ సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్విమ్స్ హాస్పిటల్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత సిమ్స్ అభివృద్ధిపై టిటిడి పూర్వపు ఈవో ఐవి సుబ్బారావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశామని ఆ కమిటీ నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని ఆయన అనుమతితో సిమ్స్ లో అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బంది నియామకం, అదేవిధంగా అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు, వసతుల కల్పనకు టిటిడి కృషి చేస్తుందని తెలియజేశారు.. ఇప్పటికే స్విమ్స్ అభివృద్ధి కోసం ఏటా 140 కోట్లు అందిస్తున్నామని సిమ్స్ తరపున అడిగిన ప్రతిదీ సమకూరుస్తున్నామని వివరించారు. పేద ప్రజలకు అతి తక్కువ ధరకే మెరుగైన వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు.తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద మనసుతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 22 కోట్లు విలువ చేసే వైద్య పరికరాలను స్విమ్స్ హాస్పిటల్ కు అందించడం గర్వంగా ఉందన్నారు. ఐఓసీని ఆదర్శంగా తీసుకుని మరిన్ని మల్టీ నేషనల్ కంపెనీలు స్విమ్స్ అభివృద్ధికి ముందుకు వస్తాయన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వైద్యం కోసం పేద ప్రజలు స్విమ్స్ హాస్పిటల్ కు వస్తున్నారని వారందరికీ ఇక్కడ వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తూ స్విమ్స్ హాస్పిటల్ పేరు ప్రఖ్యాతలను మరింత పెంచుతున్నారని కొనియాడారు. టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు అధ్యక్షతన పాలకమండలలో స్విమ్స్ హాస్పిటల్ అభివృద్ధిపై చర్చించి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు...ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ బి ఆర్ నాయుడు ను, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి కుమార్ ను ఇతర వైద్యులను ఐఓసిఎల్ మార్కెటింగ్ హెడ్ సతీష్ సన్మానించారు. అదేవిధంగా స్విమ్స్ డైరెక్టర్ స్విమ్స్ నుంచి ఐఓసీ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ ఆర్) ముకేష్ రాజన్, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, నరసింహులు ఐఓసీఎల్ ప్రతినిధులు దత్తాత్రేయ, బద్రినాథ్, ఇతర ప్రముఖులు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజ్ కేంద్రానికి తిరుమలలో భూమిపూజ..!

ప్రజా భూమి,చంద్రగిరి:(తిరుమల)





టీటీడీ భవిష్యత్ అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్ర నిర్మాణానికి గురువారం టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా ఐఓసీఎల్ సంస్థ ఎల్పీజీని టీటీడీకి నిరంతరాయంగా సరఫరా చేస్తోందని, ఇకపై 30 సంవత్సరాల పాటు ఎల్పీజీ సరఫరాకు టీటీడీ–ఐఓసీఎల్ ఒప్పందం కుదిరిందని తెలిపారు. రూ.8.13 కోట్ల వ్యయంతో 1.86 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్‌ను టీటీడీ–ఐఓసీఎల్ సంయుక్తంగా ఆరు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ గ్యాస్‌ను లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల టీటీడీకి సంవత్సరానికి రూ.1.5 కోట్ల ఆదా జరుగుతుందని పేర్కొన్నారు.ఐఓసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే తిరుమల డంపింగ్ యార్డు వద్ద రూ.12.05 కోట్ల వ్యయంతో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రతి రోజు వచ్చే 55 టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఓసీఎల్ ప్లాంటుకు తరలించి రోజుకు 1000 కేజీల బయో గ్యాస్‌ను ఉత్పత్తి చేయనున్నామని తెలియజేశారు.ఈ ప్లాంట్‌లో 45 మెట్రిక్ టన్నుల మౌండెడ్ స్టోరేజ్ వెసల్స్, 1500 కిలోల వేపరైజర్, అగ్నిమాపక యంత్రాంగం, స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్ సెట్, రిమోట్ ఆపరేటింగ్ వాల్వులు, గ్యాస్ లీకేజ్ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సీసీటీవీ, జీఎంఎస్, టీఎఫ్ఎంఎస్, ఐఎల్ఎస్‌డీ వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయ నున్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్య నారాయణ, ఈఈలు సుబ్రహ్మణ్యం , సుధాకర్, డీఈ చంద్రశేఖర్, ఇతర టీటీడీ, ఐఓసీఎల్ అధికారులు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్

## –అనాథ వృద్ధుడికి సపర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ భగీరథ సర్కిల్ వద్ద ఓ అనాధ వృద్ధుడు తీవ్ర అనారోగ్యానికి గురై రోడ్డు పక్కన పడి ఉన్నారు. ఈ విషయాన్ని గమనించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సిబ్బంది ద్వారా అతనికి ఆహారం, నీటిని సమకూర్చారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన మా ఇమ్దాద్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వృద్ధుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయడంలో సహాయ చేయడంతో పాటు సపర్యలు చేసి మానవత్వం చాటుకున్నారు. అంజప్ప అనే 70 ఏళ్ల వృద్ధుడు అనారోగ్యంతో చాలా బాధపడుతుండటంతో స్థానికుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న మా అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అక్కడికి చేరుకున్నారు. ఆ వృద్ధుడిని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలించారు. వైద్యులకు ఆ వృద్ధుడికి వైద్య చికిత్సలు చేయడంలో ట్రస్ట్ ప్రతినిధులు సహకార అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డి.ఎస్ అమన్, సభ్యులు సాదిక్, అరాఫత్, రిహాన్ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా కనబడితే వెంటనే అల్ – ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ కు తెలియజేయాలని వారు కోరారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677